PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక

విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు నియోజకవర్గ ఇన్‌చార్జులు, మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు

8074596109, 9676747256

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 182 | 08 గురువారం అక్టోబర్ 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

# రెడ్డి గారి అబ్జర్వేషన్ అదుర్స్...

ఆత్మకూరును అడ్డాగా చేసుకున్న శనివరపు మోహన్‌రెడ్డి,,, వారానికి నాలుగు సార్లు నియోజకవర్గంలోనే.. కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ప్రత్యేక ముద్ర మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి 'పని తగ్గిస్తున్న' ఆత్మకూరు అబ్జర్వర్,,,




ఏపీ బ్యూరో(ప్రజా సీమ)

ఆత్మకూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ రాజకీయ వ్యవహారాలను నిశితంగా పరిశీలిస్తూ, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ తనదైన శైలిలో దూసుకుపోతున్న శనివరపు మోహన్‌రెడ్డి ఇప్పుడు స్థానిక రాజకీయాల్లో ప్రత్యేక చర్చగా మారారు.'అబ్జర్వర్'గా బాధ్యతలు చేపట్టడం ఒక ఎత్తయితే.. నియోజకవర్గంలో తరచూ పర్యటిస్తూ పార్టీ పరిస్థితులను స్వయంగా తెలుసుకోవడం మరో ఎత్తుగా మారింది. సాధారణంగా పరిశీలనకు వచ్చే నేతలు అప్పుడప్పుడు నియోజకవర్గాన్ని సందర్శిస్తే.. మోహన్‌రెడ్డి మాత్రం వారానికి నాలుగు సార్లు ఆత్మకూరులోనే కనిపిస్తూ కార్యకర్తలు, నాయకులతో మమేకమవుతున్నారన్న చర్చ సాగుతోంది.

**'ఒక్కసారి వచ్చి వెళ్లడం కాదు.. ఇక్కడే ఉండి చూడాలి'**

నియోజకవర్గ రాజకీయాలను కేవలం నివేదికల ద్వారా కాకుండా క్షేత్రస్థాయిలో తెలుసుకోవాలనే ధోరణితో మోహన్‌రెడ్డి వ్యవహరిస్తున్నారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గ్రామస్థాయి కార్యకర్తల నుంచి ముఖ్య నాయకుల వరకు అందరితో మాట్లాడటం, స్థానిక సమస్యలను తెలుసుకోవడం, పార్టీ పరిస్థితిపై ఆరా తీయడం ఆయన పర్యటనల్లో ప్రధానంగా కనిపిస్తోందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.నియోజకవర్గ బాధ్యతలు తీసుకున్న వ్యక్తి ఎంత చురుగ్గా ఉండాలో తన పర్యటనలతో మోహన్‌రెడ్డి చూపిస్తున్నారనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. పదవి కోసం కాకుండా బాధ్యత కోసం నియోజకవర్గంలో తిరుగుతున్నారన్న ఇమేజ్ క్రమంగా బలపడుతోందని పార్టీ శ్రేణులు అంటున్నాయి.

**ఆత్మకూరులో మన్ననలు..**

నాయకులకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయి కార్యకర్తలతోనూ మమేకమవుతూ ఉండటంతో మోహన్‌రెడ్డికి ఆత్మకూరులో మంచి స్పందన లభిస్తోందని ఆయన అనుచరులు చెబుతున్నారు. పార్టీ కార్యక్రమాలపై నిరంతరం దృష్టి పెట్టడం, స్థానిక పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకోవడం ఆయన ప్రత్యేకతగా మారిందని అంటున్నారు.నియోజకవర్గ రాజకీయ వ్యవహారాలను అబ్జర్వర్ స్థాయిలో పర్యవేక్షిస్తూ పార్టీ యంత్రాంగాన్ని సమన్వయం చేయడంలో మోహన్‌రెడ్డి చురుకుగా వ్యవహరిస్తే, అది మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి కూడా కొంత మేర రాజకీయ, సంస్థాగత భారం తగ్గించే అంశంగా మారుతుందన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

**నాయకుడు ఎక్కడ ఉంటే కార్యకర్త అక్కడ ఉంటాడు..**

**కార్యకర్తకు అందుబాటులో ఉండే నాయకుడి వెంటే పార్టీ బలం పెరుగుతుంది..**

ఈ సూత్రాన్ని ఆత్మకూరులో ఆచరణలో చూపిస్తున్నారన్న ప్రచారం ప్రస్తుతం నియోజకవర్గంలో ఆసక్తికర చర్చకు దారితీస్తోంది.

## ఐదు లక్ష్యాలు నిర్దేశిస్తూ..

### భారతీయులకు సరికొత్త నినాదం ఇచ్చిన ప్రధాని మోదీ

- 'మనం సాధించగలం' అంటూ మోదీ నినాదం
- ప్రభుత్వాధినేతగా 25 ఏళ్లు పూర్తి చేసుకున్న ప్రధాని మోదీ
- 2047 నాటికి వికసిత భారత్‌తో పాటు ఐదు భారీ లక్ష్యాల ప్రకటన



ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజల్లో సరికొత్త స్ఫూర్తిని నింపుతూ "మనం సాధించగలం" (ఔవ ఔఅశ్రీశ్రీ ఱశీ ×) అనే కొత్త నినాదాన్ని ఇచ్చారు. తాను ప్రభుత్వ అధినేతగా 25 ఏళ్లు పూర్తి చేసుకున్న చాం చారు. ఈ సందర్భంగా దేశం మాణ స్వీకారం చేశారు. కేశూభాయ్ పటేల్ తర్వాత రాష్ట్ర 14వ ముఖ్యమంత్రిగా ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ ప్రత్యేకమైన రోజును కేవలం జ్ఞాపకాలకే పరిమితం చేయకుండా, దేశం కోసం కొత్త సంకల్పం తీసుకునే రోజుగా ఆయన మలిచారు. "ఈ రోజు కేవలం గతాన్ని స్మరించుకునేది మాత్రమే కాదు, మన సంకల్పంలో కొత్త శక్తిని నింపే రోజు. మనం ఏదైనా సాధించగలమనే వాగ్దానాన్ని పునరుద్ఘాటించే రోజు" అని మోదీ పేర్కొన్నారు. ...మిగతా 2 లో...

## నా లక్ష్యం 100 ఎఫ్ఐఆర్‌లు..

### వాటిని మెడల్స్ గా భావిస్తా

- తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌పై స్పందించిన రాహుల్ గాంధీ
- తనపై ఇప్పటికే 45 ఎఫ్ఐఆర్‌లు ఉన్నాయని వెల్లడి
- 'ఇండియా' కూటమి ఎంపీలతో ఖర్గే భోజన సమావేశం
- ఈసీపై పోరాటాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయం
- భేటీ అనంతరం జంతర్ మంతర్‌లో నిరసనకు విపక్షాలు సిద్ధం



నిన్న ఈసీ కార్యాలయం ముట్టడి నేపథ్యంతో తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను తేలిగ్గా తీసుకున్న కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, తన లక్ష్యం 100 ఎఫ్ఐఆర్‌లు అని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎన్ని ఎఫ్ఐఆర్ లు నమోదు చేసుకున్నా తానేమీ వెనుకంజ వేయబోనని, ఆ కేసులను మెడల్స్ గా భావిస్తానని అన్నారు. సీఈసీ పదవికి జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాల్సిందేనని పునరుద్ఘాటించారు. ...మిగతా 2 లో...

## యాదాద్రి ప్లాంట్‌పై హరీశ్‌కు భట్టి సవాల్.. రూ.40,000 కోట్ల భారం ఎవరిదని ప్రశ్న!

- బొగ్గు లింకేజీ లేకుండానే ప్లాంట్ కట్టి ప్రజలపై రూ.40,000 కోట్ల భారం మోపారని భట్టి ఆరోపణ
- గరిష్ఠ డిమాండ్ ఉన్నా రాష్ట్రంలో కరెంట్ కోతలు లేవని వెల్లడి
- జెన్‌కో, ట్రాన్స్‌కోల ప్రైవేటీకరణల వార్తలను ఖండించిన డిప్యూటీ సీఎం

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క, యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై, మాజీ మంత్రి హరీశ్‌రావుపై విమర్శలు గుప్పించారు.

...మిగతా 2 లో...



## యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు: ఆర్బీఐ గవర్నర్ కీలక వ్యాఖ్యలు

- రూ. 2,000 దాటిన యూపీఐ లావాదేవీలపై అక్టోబర్ 15 నుంచి ఛార్జీలు
- ఈ ఛార్జీల వల్ల లావాదేవీల పరిమాణం తగ్గదని ఆర్బీఐ గవర్నర్ స్పష్టత
- ఈ రుసుముల వల్ల కస్టమర్లపై ఎలాంటి భారం ఉండదని కేంద్రం వెల్లడి
- వ్యక్తుల మధ్య జరిగే యూపీఐ బదిలీలపై ఎలాంటి ఛార్జీలు ఉండవు

యూపీఐ ద్వారా జరిపే కొన్ని లావాదేవీలపై స్వల్పంగా విధించనున్న మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) వల్ల లావాదేవీల పరిమాణంపై పెద్దగా ప్రభావం ఉండకపోవటమల్లోకి రానున్న నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.బుధవారం ద్రవ్య పరపతి విధాన సమీక్ష అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ...మిగతా 2 లో...



# కేడర్‌ను కదిలిస్తే...

## - రైల్వేకోడూరులో టీడీపీకి తిరుగుండదు..!

**తప్పులు సరిదిద్దుకోండి.. కార్యకర్తకు గౌరవం ఇవ్వండి.. గెలుపు మనదే!**

**"మీరు చెప్పింది చేశాం.. ఇక మీ వంతు" అంటూ పంతగాని నరసింహ ప్రసాద్ పిలుపు**

రైల్వేకోడూరు(ప్రజా సీమ)

రైల్వేకోడూరులో టీడీపీకి బలం లేక కాదు.. బలాన్ని సరైన దిశలో నడిపించాల్సిన అవసరం ఉందన్న సంకేతం పార్టీ శ్రేణుల్లో చర్చకు దారితీసింది. గత లోపాలను సరిదిద్దుకుని, కష్టపడిన కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తే రైల్వేకోడూరులో టీడీపీ విజయాన్ని అడ్డుకోవడం ఎవరి తరం కాదని రాష్ట్ర టీడీపీ సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు పంతగాని నరసింహ ప్రసాద్ స్పష్టం చేశారు."మీరు చెప్పింది మేము చేశాం.. ఇప్పుడు కార్యకర్తల వంతు" అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు సమావేశంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పార్టీ కోసం జెండా మోసిన కార్యకర్తను పక్కనపెట్టి రాజకీయాలు చేయడం ఇక చెల్లదన్నట్టుగా ఆయన వ్యాఖ్యలు ఉండటం పార్టీ కేడర్‌లో ఆసక్తిని రేకెత్తించింది.స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కార్యకర్తకు గౌరవం, కష్టపడిన వారికి గుర్తింపు, క్షేత్రస్థాయిలో సమన్వయం ఉంటే టీడీపీకి రైల్వేకోడూరులో తిరుగులేని బలం ఏర్పడుతుందని పేర్కొన్నారు.కార్యకర్తల అభిప్రాయాలు, సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు అబ్జర్వర్‌ను నియమించడం కూడా పార్టీ కేడర్‌కు ప్రాధాన్యత ఇస్తున్నామనే సంకేతమని ఆయన తెలిపారు.కార్యకర్తను బలోపేతం చేస్తే పార్టీ బలపడుతుంది.. పార్టీ బలపడితే గెలుపు ఖాయం అన్న ధీమాతో రైల్వేకోడూరు టీడీపీ శ్రేణులు స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని పంతగాని నరసింహ ప్రసాద్ పిలుపునిచ్చారు.



# యాదాద్రి ప్లాంట్‌పై హరీశ్‌కు భట్టి సవాల్.. రూ.40,000 కోట్ల భారం ఎవరిదని ప్రశ్న!

మొదటిపేజీ తరువాయి

బొగ్గు సరఫరాకు సరైన ఏర్పాట్లు చేయకుండానే ప్లాంట్‌ను నిర్మించి రాష్ట్ర ప్రజలపై రూ.40,000 కోట్ల భారం మోపారని ఆరోపించారు. ఈ తప్పిదాలకు ఎవరు బాధ్యత వహించాలని ఆయన సూటిగా ప్రశ్నించారు.ఎల్ నినో ప్రభావం వల్ల రాష్ట్రంలో విద్యుత్ గరిష్ఠ డిమాండ్ 19,892 మెగావాట్లకు చేరిందని తెలిపారు. ఇంతటి డిమాండ్ ఉన్నప్పటికీ, ప్రభుత్వం ఎలాంటి కోతలు లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తోందని స్పష్టం చేశారు. వాస్తవాలు ఇలా ఉంటే, ప్రభుత్వాన్ని అభినందించాల్సింది పోయి అసత్యాలు ప్రచారం చేయడం సరికాదన్నారు. పదేళ్లు మంత్రిగా పనిచేసిన హరీశ్‌రావు ఇలా బాధ్యతారాహిత్యంగా మాట్లాడటం తగదని హితవు పలికారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణి నుంచి బొగ్గు లింకేజీ ఇస్తామని హామీ ఇచ్చి యాదాద్రి ప్లాంట్‌ను ప్రారంభించిందని, కానీ ప్లాంట్‌కు అవసరమైన జీ9 గ్రేడ్ బొగ్గు సింగరేణిలో అందుబాటులో లేదని భట్టి గుర్తుచేశారు. సింగరేణి నుంచి 7 మిలియన్ టన్నులు, మిగిలింది దిగుమతి చేసుకుంటామని ఒప్పందాలు చేసుకున్నా, బీఆర్ఎస్ హయాంలో వాటిని నెరవేర్చలేదని విమర్శించారు. బొగ్గు అనుసంధానం లేకుండానే ప్లాంట్‌ను నిర్మించారా లేదా అనే దానిపై హరీశ్‌రావు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బొగ్గు సరఫరాకు ఏర్పాట్లు చేసి మూడు యూనిట్లను ప్రారంభించిందని భట్టి వివరించారు. జెన్‌కో, ట్రాన్స్‌కోలను ప్రైవేటీకరిస్తారంటూ వస్తున్న వార్తలను ఆయన కొట్టిపారేశారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే ప్రతిపక్షాలు విద్యుత్ అంశంపై రాద్ధాంతం చేస్తున్నాయని, తమ ప్రభుత్వానికి ప్రజా ప్రయోజనాలే ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు.

# యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు: ఆర్బీఐ గవర్నర్ కీలక వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి

ఈ కొత్త ఛార్జీల వల్ల యూపీఐ లావాదేవీలు తగ్గుతాయా అని ప్రశ్నించగా, "ప్రస్తుతానికి లావాదేవీల పరిమాణంలో ఎలాంటి తగ్గుదల కనిపించడం లేదు. ఈ స్వల్ప రుసుము వల్ల వాల్యూమ్‌పై పెద్ద ప్రభావం ఉంటుందని నేను వ్యక్తిగతంగా భావించడం లేదు" అని ఆయన స్పష్టం చేశారు. ఎండీఆర్‌పై నిర్ణయం ఇప్పటికే తీసుకున్నామని, ఇది యూపీఐ వినియోగాన్ని దెబ్బతీయదని ఆయన వివరించారు.గత ఆరేళ్లుగా నిర్దిష్ట యూపీఐ లావాదేవీలపై ఎలాంటి ఛార్జీలు లేవు. గత నెలలో కేంద్ర ప్రభుత్వం రూ. 2,000కు పైబడిన లావాదేవీలపై ఎండీఆర్‌ను ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించింది. ఈ ఛార్జీలు కేవలం వ్యాపారులకే వర్తిస్తాయని, కస్టమర్లపై ఎలాంటి భారం ఉండదని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గతంలోనే స్పష్టం చేశారు. ఈ రుసుము ప్రభుత్వానికి కాకుండా, పేమెంట్ సేవలు అందించే సంస్థలకు చేరుతుందని ఆమె తెలిపారు.ఈ ఛార్జీలకు సంబంధించి కొన్ని మినహాయింపులు కూడా ఉన్నాయి. రైల్వేలు, టెలికాం, బీమా, ఇంధనం, వ్యవసాయ ఉత్పత్తుల వంటి రంగాల్లో రూ. 2,000 దాటిన చెల్లింపులపై ప్రతి లావాదేవీకి రూ. 5 ఫ్లాట్ ఫీజు ఉంటుంది. రూ. 75,000 అంతకంటే ఎక్కువ మొత్తంలో జరిగే లావాదేవీలపై ఎండీఆర్ గరిష్ఠంగా రూ. 300గా నిర్ణయించారు. అయితే, వ్యక్తుల మధ్య (పీ2పీ) జరిగే యూపీఐ లావాదేవీలపై ఎంత మొత్తమైనప్పటికీ ఎలాంటి ఛార్జీలు ఉండవని ఆర్థిక మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఈ సేవలు యథాతథంగా ఉచితంగానే కొనసాగుతాయి.

# నా లక్ష్యం 100 ఎఫ్ఐఆర్‌లు.. వాటిని మెడల్స్ గా భావిస్తా

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆధ్వర్యంలో నేడు జన్‌పథ్‌లోని సాగర్ రత్న రెస్టారెంట్‌లో విపక్ష ఎంపీల భోజన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఖర్గే మాట్లాడుతూ.. దేశంలో ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తున్నారని, 'ఓట్ల దొంగతనం' అంశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తామని స్పష్టం చేశారు. ఇదే సమావేశంలో ఆర్జేడీ ఎంపీ మనోజ్ ఝా మాట్లాడుతూ.. 'ఇది లంచ్ మాత్రమే కాదు, ఒక లాంచ్ కూడా కావచ్చు' అని చమత్కరించారు.కాగా, మంవారం 'ఓట్ల దొంగతనం' జరిగిందంటూ చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నిన్న విపక్ష ఎంపీలు ఎన్నికల సంఘం కార్యాలయానికి ర్యాలీగా వెళ్లేందుకు ప్రయత్నించారు. పోలీసులు వారిని అడ్డుకోవడంతో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా సహా పలువురు నేతలు ఆకాశవాణి భవన్‌లోకి ప్రవేశించి సుమారు 8 గంటల పాటు బైఠాయించారు. అనుమతి లేకుండా భవనంలోకి ప్రవేశించినందుకు పోలీసులు వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.ఈ ఎఫ్ఐఆర్‌పై స్పందిస్తూ రాహుల్ గాంధీ, "నాపై ఇప్పటికే 45 ఎఫ్ఐఆర్‌లు ఉన్నాయి. నా లక్ష్యం 100" అని తేలికగా వ్యాఖ్యానించారు. భోజన భేటీ అనంతరం, ఎంపీలందరూ జంతర్ మంతర్ వద్ద నిరసన తెలిపేందుకు సిద్ధంగా ఉన్న బస్సుల్లో బయలుదేరారు. మోదీ, అమిత్ షా, మోహన్ భగవత్, జ్ఞానేశ్ కుమార్ కలిసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని రాహుల్ ఆరోపించారు. ఈ పరిణామాల నేపథ్యంలో, పోలీసులు జంతర్ మంతర్, ఎన్నికల సంఘం కార్యాలయం వైపు వెళ్లే మార్గాల్లో భారీగా బారికేడ్లు ఏర్పాటు చేసి భద్రతను కట్టుదిట్టం చేశారు.

# ఐదు లక్ష్యాలు నిర్దేశిస్తూ.. భారతీయులకు సరికొత్త నినాదం ఇచ్చిన ప్రధాని మోదీ

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా, 2047 నాటికి 'వికసిత భారత్' లక్ష్యంతో పాటు మరో ఐదు కీలక లక్ష్యాలను ప్రధాని నరేంద్ర మోదీ ప్రజల ముందుంచారు. అవి: 1. ప్రపంచంలోని మొదటి మూడు ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా భారత్‌ను నిలపడం. 2. ఆత్మనిర్భర్ భారత్ (స్వయం సమృద్ధి) సాధించడం. 3. భారత్‌ను ప్రపంచ తయారీ కేంద్రంగా (గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్) తీర్చిదిద్దడం. 4. ఒలింపిక్ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వడం. 5. అంతరిక్షంలోకి మానవసహిత యాత్రను చేపట్టడం. ప్రధాని మోదీ ఒక్కో లక్ష్యాన్ని ప్రకటిస్తున్నప్పుడు, స్టేడియంలోని వేలాది మంది ప్రజలు "మనం సాధించగలం" అంటూ మిన్నంటేలా నినదించారు. ఈ ఉత్సాహం, ఆత్మవిశ్వాసం అసాధారణమైనవని ప్రధాని ప్రశంసించారు. సంక్షోభాలను ఎదుర్కొని నిలిచాం గతంలో సంక్షోభాలు తలెత్తినప్పుడు భారత ఆర్థిక వ్యవస్థ కుదేలయ్యేదని, కానీ నేడు సంక్షోభ సమయాల్లో భారత్ చూపుతున్న పటిష్ఠత, స్థితిస్థాపకత గురించి ప్రపంచం చర్చించుకుంటోందని మోదీ అన్నారు. "ఒకప్పుడు దేశంలో విధానపరమైన స్తబ్దత (పాలసీ పారాలిసిస్) గురించి చర్చ జరిగేది. నేడు సంస్కరణల ఎక్స్‌ప్రెస్ గురించి మాట్లాడుకుంటున్నారు" అంటూ అప్పటి యూపీఏ-2 ప్రభుత్వాన్ని ఉద్దేశించి పరోక్షంగా వ్యాఖ్యానించారు. చిన్న లక్ష్యాలు పెట్టుకోవడం దేశ సామర్థ్యాన్ని తక్కువ చేయడమేనని, అందుకే భారీ లక్ష్యాలను నిర్దేశించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ లక్ష్యాలన్నీ 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకేనని మోదీ స్పష్టం చేశారు. సవాళ్ల నడుమ స్ఫూర్తి నింపే ప్రయత్నం ప్రతిపక్షాల నుంచి విమర్శలు, నిరసనలు ఎదురవుతున్న తరుణంలో, ఈ కార్యక్రమం ద్వారా పార్టీ శ్రేణుల్లో, మద్దతుదారుల్లో మోదీ ఆత్మవిశ్వాసం నింపే ప్రయత్నం చేశారని విశ్లేషకులు భావిస్తున్నారు. ఓటర్ల జాబితా సవరణ (సర్) విషయంలో సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా కోరుతూ సాగుతున్న నిరసనలు, కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆరోపణలు, యూజీసీ మార్గదర్శకాలపై వ్యతిరేకత వంటి సవాళ్లను ప్రభుత్వం ఎదుర్కొంటోన్న నేపథ్యంలో, ప్రధాని ప్రసంగం బీజేపీ శ్రేణుల్లో కొత్త ఉత్తేజాన్ని నింపింది.

# మూసీ భూసేకరణపై రైతుల పట్టు 70:30 వాటా ఇస్తేనే భూములు

(ప్రజా సీమ) :

మూసీ రివర్ ల్యాండ్ పూలింగ్‌లో రైతుల వాటా పెంచితేనే భూములు ఇస్తామని రైతులు తేల్చిచెప్పారు. ప్రతాపసింగారం, కొర్రెముల, ఎదులాబాద్‌లో బుధవారం నిర్వహించిన గ్రామసభల్లో రైతులు తమ డిమాండ్లను వెల్లడించారు. ఎకరా పట్టా భూమికి ఎఫ్‌టీఎల్, బఫర్ ఏరియా అనే తేడా లేకుండా 70:30 నిష్పత్తిలో (రైతులు:ప్రభుత్వం) అభివృద్ధి చేసిన ప్లాట్లు కేటాయించాలని కోరారు. లేఅవుట్ పూర్తయ్యే వరకు నెలవారీ పరిహారం చెల్లించాలని, లేఅవుట్ పూర్తికి స్పష్టమైన గడువు ప్రకటించాలని డిమాండ్ చేశారు.హామీలతో సరిపెట్టకుండా తమ డిమాండ్లపై లిఖితపూర్వకంగా స్పష్టత ఇవ్వాలని, అప్పటి వరకు భూములు ఇచ్చేది లేదని రైతులు స్పష్టం చేశారు. పట్టా భూములన్నింటికీ సమాన పరిహారం, ప్రయోజనాలు కల్పించి, ఎలాంటి వివక్షకు తావులేకుండా న్యాయం జరిగేలా చూస్తానని మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్‌రెడ్డి హామీ ఇచ్చారు. రైతుల డిమాండ్లను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఘట్‌కేసర్ తహసీల్దార్ చంద్రశేఖర్ తెలిపారు.





# కొత్త యర్రవరం అంగన్వాడి కేంద్రం లో పోషణ మాసం ముగింపు కార్యక్రమం

## సిడిపిఓ పద్మావతి సూచనలతో కార్యకర్త నాగమణి అద్వర్యంలో చేపట్టిన అవగాహన

(ప్రజా సీమ) :

కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం కొత్త యర్రవరం అంగన్వాడి కేంద్రం వద్ద పోషణ మాసం మన అంగన్వాడి మన బాధ్యత కార్య క్రమం సీడీపీఓ టి డి అర్ పద్మావతి సూచనలతో అంగన్వాడి కార్యకర్త ఎస్ ఎల్ వి నాగమణి ఆధ్వర్యంలో చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ మహిళాభి వృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నెలరోజుల పాటు నిర్వహించినఈ పోషణ మాసం--2026 కార్యక్రమాలు ఉత్సాహంగా కొనసాగాయి. 09-09-26 నుండి 08-10-26 ఈ రోజు వరకు "మన అంగన్వాడి -- మన బాధ్యత" అనే నినాదంతో అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పోషకాహారం, ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. పోషకాహారం ప్రాధాన్యత, సమతుల్య ఆహారం, పిల్లల ఆరోగ్య పరిరక్షణ తదితర అంశాలపై వివిధ కార్యక్రమాలు చేపట్టారు. అంగన్వాడీ కేంద్రాల ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేస్తూ, చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు పోషకాహారం ఎంతో అవసరమని అవగాహన కల్పించారు. పోషణ మాసం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాల ద్వారా తల్లిదండ్రులు, మహిళలు, పిల్లల్లో పోషకాహారం మరియు ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా కార్యక్రమాలను నిర్వహించి నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ యన్ ఎమ్ అరుణ, ఆశా కార్యకర్త ఎన్ ఈశ్వరి, హెల్పర్ చిన్నపాప, చిన్నారుల తల్లిదండ్రులు బాలింతలు పాల్గొన్నారు




# రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం

## : జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ,

## కాకినాడ పోలీసుల 'స్టాప్, వాష్ అండ్ గో' వినూత్న కార్యక్రమం

(ప్రజా సీమ) :

జిల్లాలో రహదారి ప్రమాదాలను అరికట్టేందుకు కాకినాడ జిల్లా పోలీసులు వినూత్న చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఎం. కిషోర్ కుమార్ పర్యవేక్షణలో మంగళవారం అర్ధరాత్రి నుంచి బుధవారం తెల్లవారుజాము వరకు పెద్దాపురం గుర్రాల సెంటర్ వద్ద ట్రాఫిక్ సీఐ ఎన్. రమేష్, సిబ్బందితో కలిసి ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. రాత్రి, తెల్లవారుజాము వేళల్లో సుదూర ప్రయాణాలు చేసే వాహనదారులు అలసట, నిద్రమత్తు కారణంగా ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు పోలీసులు 'స్టాప్, వాష్ చించడంతో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. నిద్రమత్తులో వాహనాలు నడపడం ఎంత ప్రమాదకరమో డ్రైవర్లకు నిద్రమత్తు, తీవ్ర అలసట ఉన్నప్పుడు ఎట్టిపరిస్థితుల్లోనూ డ్రైవింగ్ చేయకూడదు; ప్రయాణానికి ముందు తగినంత విశ్రాంతి తీసుకోవాలి. అతివేగం, అజాగ్రత్త డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలి. వేగాన్ని నియంత్రిస్తే మీతో పాటు ఇతరుల ప్రాణాలనూ కాపాడవచ్చు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్ల డ్రైవర్లు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలి. మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరం, అత్యంత ప్రమాదకరం. కొద్ది దూరమే కదా అని షార్ట్‌కట్ల కోసం వన్-వే నిబంధనలను ఉల్లంఘించవద్దు. మీపై మీ కుటుంబం ఆధారపడి ఉందని గుర్తించి, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలి. అన్నారు




# ఎల్ఐసి ఏజెంట్ సంఘం నూతన అధ్యక్ష కార్యదర్శులు ఏకగ్రీవంగా ఎన్నిక

(ప్రజా సీమ) :

ఎల్ఐసి ఏజెంట్ యూనియన్ ఎన్నికలను బుధవారం రోజున మెట్టుపల్లి లో నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికల్లో నూతన ఎల్ఐసి యూనియన్ అధ్యక్షులుగా నాగభూషణం, సెక్రెటరీగా మర్రి భాస్కర్, కోశాధికారిగా వాసాల వినయ్ ని ఎన్నుకోవడం జరిగింది. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆల్ ఇండియా లియాఫీ 1964 సెంట్రల్ సెక్రెటరీ ఎస్ బి శ్రీనివాసచారి, కరీంనగర్ డివిజన్ అధ్యక్షులు బోయిన్పల్లి ప్రభాకర్ రావు , ఆల్ ఇండియా లీగల్ కమిటీ చైర్మన్ గట్టు రాజయ్య పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఎల్ఐసి సమస్యలు ఏమైనా ఉన్నా వెంటనే పరిష్కరించుకోవాలని, ప్రజల్లో ఎల్ఐసి చేస్తున్న సేవలు ప్రచారం చేయాలని, ఎల్ఐసి ద్వారా భారత దేశ ప్రజలకు ఏ విధంగా లబ్ధి చేకూరుస్తుంది, ఏ విధంగా సహాయ సహకారాలు అందిస్తుందని ఎల్ఐసి సంస్థ విజయాలను తెలుపాలని అన్నారు. నూతనంగా ఎన్నికైన వీరిని శాలువాతో సన్మానం చేసి అభినందించారు. నియామక పత్రం అందించారు. అనంతరం వీరి ఏకగ్రీవంగా ఎన్నికకు సహకరించిన ఎల్ఐసి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ట్రెజరర్ శ్రీరామ్ , జోనల్ రెసిడెన్సి సెక్రెటరీ వెంకట్ రెడ్డి, డివిజన్ సెక్రెటరీ గంధం వెంకటేశ్వర్లు, డివిజన్ ట్రెజరర్ ఉత్కం వెంకట్ గౌడ్, మిట్టపల్లి మల్లారెడ్డి,గురుడు రాజగంగారం గారల అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. సుమారు 400 మంది ఎల్ఐసి ఏజెంట్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# అన్నవరం సత్యదేవున్ని దర్శించుకున్న విశాఖ ఐటీ చీఫ్ కమిషనర్ జయరామ్ రాయపుర

(ప్రజా సీమ) :

కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామి వారిని విశాఖపట్నం ఇన్‌కమ్ టాక్స్ చీఫ్ కమిషనర్ జయరామ్ రాయపుర, ఐఆర్ఎస్ దర్శించుకున్నారు. దేవస్థానానికి విచ్చేసిన ఆయనకు దేవస్థానం అధికారులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించు కున్నారు. దర్శనానంతరం వేదపండితులు ఆయనకు వేదాశీర్వచనం చేయగా, దేవస్థాన అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేసి స్వామివారి జ్ఞాపికను బహుకరించారు.



# చింతలూరులో ఘనంగా అంగన్వాడి ఉత్సవం.

(ప్రజా సీమ) :

మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా మండలంలోని చింతలూరు ఒకటవ,రెండవ, మూడవ అంగన్వాడి కేంద్రాల్లో బుధవారం ఘనంగా అంగన్వాడి ఉత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సిడిపిఓ గజలక్ష్మి సూచనలు మేరకు సూపర్వైజర్ నాగ సత్యవేణి పాల్గొని గర్భవతులు, బాలింతలు, చిన్నారుల తల్లులకు పూర్వ ప్రాథమిక విద్య ప్రాముఖ్యతను వివరించారు. మూడు సంవత్సరాలు పూర్తైన చిన్నారులను తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని, కాన్వెంట్లకు పంపకుండా అంగన్వాడి విద్యను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆటలు, పాటల ద్వారా పిల్లల సమగ్ర శారీరక, మానసిక వికాసం సాధ్యమవుతుందని తెలిపారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే ప్రతి ఆహార వస్తువును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు సాంప్రదాయ పద్ధతిలో సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో వైట్ల గంగరాజు, వైట్ల శేషుబాబు, దేశాభత్తుల సత్యనారాయణ, పాలంకి ధనవంత్రి శర్మ, పాదూరి శ్రీనివాస్, తాళ్ల రాజు, అప్పారి శివ నారాయణ, అంగన్వాడీ కార్యకర్తలు నెక్కంటి ధనలక్ష్మి, సోమిరెడ్డి విజయలక్ష్మి, డిపి రామలక్ష్మి, అంగన్వాడి హెల్పర్లు ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సంపాదకీయం

## అనుభవమే గొప్ప ఆస్తి

సీఎం, పీఎంగా 25 ఏళ్ల అధికార ప్రస్థానం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధాని మోదీ తన రాజకీయ జీవితం, వ్యక్తిగత అనుభవాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ, తన జీవితంలోని ప్రతి క్షణం, ప్రతి సంఘటన తనకు ఎన్నో విలువైన పాఠాలు నేర్పించాయని తెలిపారు. సాధించిన ప్రతి విజయం తనను మరింత ఉన్నత లక్ష్యాల వైపు నడిపించిందని అన్నారు. ప్రధాని మోదీ మాట్లాడుతూ, "దేశం నాకు ఎంతో ఇచ్చింది, కాబట్టి దేశం పట్ల నా బాధ్యత చాలా ఎక్కువ ఉంది. నాపై ప్రజలకే అత్యధిక హక్కు ఉంది. ఈ 25 ఏళ్ల అనుభవమే నా గొప్ప ఆస్తి. ఈ ఆస్తి మోదీకి కాదు, దేశానికి చెందుతుంది. మాతృభూమిలోని ప్రతి బిడ్డకు దానిపై హక్కు ఉంది" అని అన్నారు. తన చిన్నతనం రోజులను గుర్తుచేసుకుంటూ, గుజరాత్‌లోని వడ్నగర్‌ను ప్రస్తావించారు ప్రధాని మోదీ. తాను ఎప్పుడూ పాఠశాలకు అందరికంటే ముందుగా వచ్చే విద్యార్థులలో ఒకడినని తెలిపారు. నేర్చుకోవాలనే తపన తన జీవితంలో ఒక భాగమని, నేటికీ తాను ఎప్పుడూ ఒక విద్యార్థిగానే భావిస్తానని పేర్కొన్నారు. తన చదువు, నేర్చుకునే తపన ఎన్నటికీ తగ్గకూడదని దేవుడిని ప్రార్థించినట్లు వెల్లడించారు. జీవితంలో ఎదురైన కష్టాల నుంచి తాను ఎంతో నేర్చుకున్నానని చెబుతూ, "నన్ను కించపరిచిన వారు నాకు కోసం తిరిగి నిలబడటం నేర్పించారు. నన్ను వ్యతిరేకించిన వారు ప్రజాస్వామ్య శక్తిని నేర్పించారు. ప్రతి సంక్షోభం నా సహనానికి ఒక పరీక్షగా నిలిచింది" అని అన్నారు. బాధ్యతలను ఒక లక్ష్యంగా మార్చుకున్నామని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. కార్యాచరణే తన మతమని, భగవద్గీత బోధించిన 'కర్మణ్యే వాధికారస్తే' మార్గంలోనే నడుస్తున్నానని చెప్పారు. తాను ఎప్పుడూ కీర్తి ప్రతిష్టల గురించి పట్టించుకోలేదని, కేవలం దేశం కోసం పని చేయడమే తన కర్తవ్యమని ఆయన స్పష్టం చేశారు. 25 ఏళ్లు పూర్తి చేసుకున్న ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. పాతికేళ్ల పాటు ప్రభుత్వం అధినేతగా కొనసాగుతానని తాను అసలు ఊహించలేదని, తన కెరీర్ ఇలా సాగుతుందని అసలు ఊహించలేదు అన్నారు. "దేశం నాకు చాలా ఇచ్చింది. అందుకే దేశం పట్ల నా బాధ్యత అందరికంటే ఎక్కువగా ఉంటుంది. భారత్‌లోని ప్రతి పౌరుడికీ నాపై అత్యంత హక్కు ఉందని నేను హృదయపూర్వకంగా నమ్ముతున్నాను" అన్నారు. ప్రధానమంత్రి మాట్లాడుతూ, "నేను దేశప్రజలందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నాను. 7 అక్టోబర్ 2001న గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పుడు, ఎప్పటికైనా ఈ ఘట్టం వస్తుందని అనుకోలేదు. ఈరోజు ప్రభుత్వ అధినేతగా నిరంతరం సేవ చేస్తూ నేను 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్నాను. ఇది ప్రజల నిరంతర ఆశీర్వాదాల ఫలితం. బీజేపీ, ఎన్డీఏ, ప్రజాస్వామ్యం పట్ల గౌరవం ఉన్న రాజకీయ సహచరులందరికీ నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాను. నేను దేశ ప్రజల పాదాలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను" అన్నారు. మరోవైపు 25 ఏళ్ల సుదీర్ఘ కాలంపాటు ప్రభుత్వ అధినేతగా పనిచేసిన ప్రధాని మోదీ నాయకత్వాన్ని కేంద్ర కేబినెట్ మంగళవారం ప్రశంసించింది. తొలుత గుజరాత్ ముఖ్యమంత్రిగా, ఆ తర్వాత భారత ప్రధానమంత్రిగా ఆయన చేసిన సేవలను కొనియాడింది. 'దేశమే ప్రథమం, పౌరుడే తొలి ప్రాధాన్యం' అనే సూత్రంతో ముందుకు వెళ్తున్నారని పేర్కొంది. విశేష జనాదరణ పొందుతూ మూడు లోక్‌సభ ఎన్నికల్లోనూ వరుసగా విజయాలు సాధించారని గుర్తు చేస్తూ, ఈ మేరకు కేంద్ర కేబినెట్ ఓ తీర్మానాన్ని ఆమోదించింది. గుజరాత్ ముఖ్యమంత్రిగా వరుసగా మూడుసార్లు సేవలందించిన సమయంలో మోదీ పలు విజయవంతమైన కార్యక్రమాలను చేపట్టారని కేబినెట్ పేర్కొంది. గుజరాత్‌లో అమలు చేసిన పథకాల స్ఫూర్తితో దేశవ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ దార్శనికతతో ముందుకు సాగుతున్నారని తెలిపింది. చిన్నతనంలో తన తల్లి ఎదుర్కొన్న ఇబ్బందికర పరిస్థితులను, దేశంలో పేదరికాన్ని స్వయంగా చూసిన అనుభవం మోదీ విధానాలపై ప్రభావం చూపిందని పేర్కొంది. ఆ అనుభవాలతో ప్రభుత్వ స్థాయిలో చర్యలు తీసుకుంటున్నారని తెలిపింది. మహిళలు, రైతులు, యువతకు అవకాశాలను విస్తరించేందుకు మోదీ ప్రభుత్వం కృషి చేస్తోందని కేబినెట్ పేర్కొంది. దేశ అభివృద్ధికి అవసరమైన సంస్కరణలను ధైర్యంగా చేపడుతున్నారని తెలిపింది. మోదీ నాయకత్వంలో మూలధన వ్యయం రూ.12 లక్షల కోట్లకు పెరిగిందని వెల్లడించింది. హైవేల విస్తరణ, రైల్వేల ఆధునికీకరణ వేగంగా జరుగుతున్నాయని పేర్కొంది. అలాగే మోదీ పాలనలో డిజిటల్ సేవల్లోనూ విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయని కేబినెట్ తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా అనేక సవాళ్లు, అనిశ్చిత పరిస్థితులు నెలకొన్న సమయంలోనూ తన నాయకత్వ సామర్థ్యంతో దేశాన్ని సరైన దిశలో ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొంది. అంతర్జాతీయ వేదికలపై భారత్‌కు ప్రాధాన్యం మరింత పెరుగుతోందని తెలిపింది. దేశ భద్రత విషయంలోనూ ప్రధాని మోదీ రాజీపడని వైఖరిని అవలంబిస్తున్నారని కేబినెట్ తీర్మానంలో పేర్కొంది. సర్జికల్ స్ట్రైక్స్, బాలాకోట్ వైమానిక దాడులు, ఆపరేషన్ సిందూర్ వంటి చర్యలు ఇందుకు నిదర్శనమని తెలిపింది. 2047 నాటికి సుసంపన్న, అభివృద్ధి చెందిన భారత్‌ను నిర్మించాలన్న ప్రధాని మోదీ దార్శనికతకు మద్దతుగా నిలుస్తూ తీర్మానాన్ని ఆమోదిస్తున్నట్లు కేబినెట్ వెల్లడించింది. ఇదిలా ఉండగా, ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం లభించింది. ఇంటిగ్రేటెడ్ ట్రాన్స్‌పోర్ట్, లాజిస్టిక్స్ అథారిటీ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రవాణా రంగంలో పరిశోధన, అభివృద్ధి ప్రాజెక్టుల పర్యవేక్షణలో ఈ సంస్థ కీలకంగా వ్యవహరించనుందని కేంద్ర ఐటీ, సమాచారశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. వివిధ మంత్రిత్వ శాఖలు, ఏజెన్సీల మధ్య సమన్వయ లోపాలను తగ్గించి మౌలిక సదుపాయాల కల్పనలో వేగం పెంచేలా ఇట్లా పనిచేస్తుందని ఆయన వివరించారు. రూ.500 కోట్లకు పైగా వ్యయంతో చేపట్టే మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల సాంకేతిక అర్హతలను ఇట్లా మదింపు చేస్తుందని తెలిపారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమల్లో ఈక్విటీ పెట్టుబడులు పెట్టేందుకు వీలుగా రూ.10 వేల కోట్లతో ప్రత్యేక నిధి ఏర్పాటు చేసే ప్రతిపాదనకూ కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ గ్రోత్ ఫండ్ ద్వారా ఎంఎస్ ఎంఈ లకు దీర్ఘకాలంలో అవసరమైన పెట్టుబడులు అందుబాటులోకి వస్తాయని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. దీంతో చిన్న, మధ్యతరహా పరిశ్రమలు తమ వ్యాపార కార్యకలాపాలను విస్తరించుకోవడంతో పాటు నూతన సాంకేతికతను అందిపుచ్చుకునేందుకు అవకాశం కలుగుతుందని చెప్పారు. మొత్తంగా ప్రధాని మోదీ నాయకత్వంపై ప్రశంసలు కురిపిస్తూ కేబినెట్ తీర్మానం చేయడంతో పాటు రవాణా మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్స్ రంగంలో సమన్వయం, ఎంఎస్ ఎంఈలకు పెట్టుబడుల లభ్యతను పెంచే కీలక నిర్ణయాలను సమావేశంలో తీసుకుంది.

# పోషకాహారంపై విస్తృత అవగాహన కల్పించాలి

## - మహిళా శిశుసంక్షేమ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ

## - కలెక్టర్ నిశాంత్ కుమార్,ఎమ్మెల్యే షాజహాన్ బాషా వెల్లడి





**మదనపల్లె (ప్రజా సీమ) :**

పోషకాహారంపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలని కలెక్టర్ నిషాంత్ కుమార్ పేర్కొన్నారు.జిల్లాలో సెప్టెంబర్ 9 నుంచి నిర్వహిస్తున్న పోషణ్ మాసం కార్యక్రమాల్లో భాగంగా బుధవారం పట్టణంలోని ఆర్ఆర్ ఫంక్షన్ హాల్ నందు జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ్ అభయాన్ కార్యక్రమం నిర్వహించారు.ఎమ్మెల్యే షాజహాన్ బాషాతో కలిసి కలెక్టర్ నిశాంత్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోషకాహార లోపం నివారణతోపాటు మహిళలు,చిన్నారుల ఆరోగ్యం, సంక్షేమం కోసం అంగన్‌వాడీ కార్యకర్తలు,టీచర్లు, హెల్పర్లు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు.గ్రామీణ స్థాయిలో పోషకాహారంపై అవగాహనతో పాటు బాల్య వివాహాల నివారణ,టీనేజ్ గర్భధారణల నియంత్రణ,మలేరియా,కోవిడ్ తదితర అంశాల్లోనూ సిబ్బంది సమర్థవంతంగా పనిచేస్తున్నారన్నారు.చిరు ధాన్యాలను ప్రజల రోజువారీ ఆహారంలో భాగం చేయాల్సిన అవసరం ఉందన్నారు.అంగన్‌వాడీ పరిధిలోని లబ్ధిదారుల కుటుంబా ల్లోవారానికి కనీసం రెండు,మూడుసార్లు చిరుధాన్యాలు తీనుకుంటున్నారా, తీనుకోకపోతే



కారణాలేమిటో గుర్తించి తగిన కార్యాచరణ చేపట్టాలని సూచించారు.బాల్య వివాహాలు,టీనేజ్ గర్భధారణలు ఆందోళన కలిగించే అంశాలని,18 ఏళ్ల లోపు గర్భధారణలను నియంత్రించేందుకు అంగన్ వాడీ సూపర్‌వైజర్లు,టీచర్లు, కార్యకర్తలు,హెల్పర్లు సమన్వయం తో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ చిన్నారుల సంరక్షణ,వారి భవిష్యత్ నిర్మాణంలో అంగన్‌వాడీ సిబ్బంది అందిస్తున్న సేవలు అమూల్యమన్నారు.మంచి సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.అద్దె భవనాల్లో కొనసాగుతున్న అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రభుత్వ స్థలాలు కేటాయించి శాశ్వత భవనాలు నిర్మించాలని కలెక్టర్‌ను కోరారు.సొంత భవనాలు అందుబాటులోకి వస్తే చిన్నారులకు మరింత మెరుగైన వసతులు కల్పించవచ్చున్నారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి జిల్లా యంత్రాంగం సానుకూలంగా స్పందించి రహదారుల అభివృద్ధికి చర్యలు చేపట్టిందన్నారు. అనంతరం కలెక్టర్,ఎమ్మెల్యే గర్భిణులకు శ్రీమంతం,చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలను నిర్వహించి వారిని ఆశీర్వదించారు.

### అన్నమయ్య జిల్లాకు స్వచ్ఛ అంగన్‌వాడీ అవార్డులు

ఉత్తమ పరిశుభ్రత, పారిశుధ్య నిర్వహణ,పిల్లలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించినందుకు అన్నమయ్య జిల్లాకు చెందినమదనపల్లి బసినికొండ-2 అంగన్‌వాడీ వర్కర్ విజయ లక్ష్మీదేవి రాష్ట్రస్థాయి అవార్డుకు ఎంపికయ్యారు.పుంగనూరు-గూడూరుపల్లి అంగన్‌వాడీ కేంద్రం టి.నాగరత్నమ్మ, వాల్మీకిపురం-4 అంగన్‌వాడీ కేంద్రం ఎస్.నజమున్నిసా, పీలేరు-ఎర్రంరెడ్డికుంట అంగన్‌వాడీ కేంద్రం జి.కళావతి,కురబలకోట-2 అంగన్‌వాడీ కేంద్రం ఎ.లలితమ్మలు జిల్లాస్థాయి అవార్డులకు ఎంపికయ్యారు.అంగన్‌వాడీ ఉత్సవ్,పోషణ్ మా కార్యక్రమాల నిర్వహణలో చురుకుగా పాల్గొని విజయవంతం చేయడంలో విశేషంగా కృషిచేసిన బి.కొత్తకోటకు చెందిన పి.అంజలమ్మ, లక్కిరెడ్డిపల్లికి చెందిన టి.నాగరాణి, మదనపల్లికి చెందిన డి.ఆర్.మధుర వాణి,పీలేరుకు చెందిన ఎస్.అన్నపూర్ణ, పుంగ నూరుకు చెందిన జి.రోజా, రాయచోటికి చెందిన ఎన్.ఓబులమ్మ, తంబళ్లపల్లికి చెందిన మిరియాల రమాదేవి,వాల్మీకిపురానికి చెందిన ఎం.గులాబ్జన్లను ముఖ్య అతిథుల చేతుల మీదుగా దుశ్శాలువాతో సత్కరించి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్,ఎమ్మెల్యే షాజహాన్ బాషా జ్ఞాపికలు అందజేసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ పీడీ హైమవతి,సీడీపీ వోలు సుజాత రెడ్డి,నాగవేణి ,రాజేశ్వరి ,భారతి,రెడ్డి రమణమ్మ,భాగ్యమ్మ, అంగన్‌వాడీ,ఆశా కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పారా స్విమ్మింగ్‌లో సచివాలయ ఉద్యోగి లంక నాగేశ్వరరావుకు పతకాలు

**(ప్రజా సీమ) :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 8వ పారా స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్--2026లో కాకినాడ నగరానికి చెందిన లంక నాగేశ్వరరావు ప్రతిభ కనబరిచి బంగారు, వెండి పతకాలను సాధించారు. విజయవాడలోని మున్సి పల్ కార్పొరేషన్ స్విమ్మింగ్ పూల్, సిర్విజ్జీ స్విమ్మింగ్ పూల్‌లో అక్టోబర్ 5న నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో ఆయన పాల్గొన్నారు. ఆంధ్ర ప్రదేశ్ పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ సహకారంతో ఈ పోటీలు నిర్వహించారు. కాకినాడ నగర పాలక సంస్థలోని 30వ వార్డు సచివాలయంలో అడ్మిన్ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్న లంక నాగేశ్వరరావు పారా స్విమ్మింగ్‌లో వివిధ విభాగాల్లో పాల్గొని ప్రతిభ చాటారు. 100 మీటర్ల బ్రెస్ట్‌స్ట్రోక్, 100 మీటర్ల బటర్‌ఫ్లై, 100 మీటర్ల ఫ్రీస్టైల్ విభాగాల్లో పోటీపడ్డారు. ఇందులో బంగారు, వెండి పతకాలను సాధించి కాకినాడకు గుర్తింపు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ నాగేశ్వరరావును అభినందించారు. డిప్యూటీ కమిషనర్ కె. శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 30వ వార్డు సచివాలయ అడ్మిన్ సెక్రటరీ లంక నాగేశ్వరావు కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. నవంబర్లో భూపాల్లో జరిగే జాతీయస్థాయి పోటీల్లో కూడా తెలుగువారి సత్తాను చాటాలని కమిషనర్ ఎన్ వివి సత్యనారాయణ ఆకాంక్షించారు. నాగేశ్వరరావు సాధించిన విజయం ఇతర సిబ్బందికి, యువ క్రీడాకారులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అలాగే అదనపు కమిషనర్ కేటీ సుధాకర్, డిప్యూటీ కమిషనర్ కే శ్రీనివాస్ , డిసిపి కెవి కృష్ణారావు, టి పి ఆర్ ఓ సతీష్ లు కూడా నాగేశ్వరావు



అభినందించారు

# చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం

## జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

**(ప్రజా సీమ) :**

పిల్లల ఆరోగ్యం, పోషణ, సమగ్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాహార సేవల నాణ్యతను నిరంతరం మెరుగుపరచాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ వేటుకూరి సూర్యనారాయణ రాజు అన్నారు. బుధ వారం కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వ ర్యంలో నిర్వహించిన 9వ జాతీయ పోషణ మాసం -- 2026 జిల్లా స్థాయి ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ వేటుకూరి సూర్యనారాయణ రాజు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తుపైనే రాష్ట్ర,దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. పోషణ్ అభియాన్‌లో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న కార్య క్రమాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి చిన్నారులు, గర్భిణులు,బాలింతలకు సంపూర్ణ పోషణ అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సెప్టెంబర్ 25న ప్రారంభమైన అంగన్ వాడీ ఉత్సవ కార్యక్రమాల ను అక్టోబర్ 7 వరకు విజయవంతంగా నిర్వహించడం అభినం దనీయమన్నారు. తల్లిదండ్రుల్లో పిల్లల ఆరోగ్యం,పోషణ, పెంపకం పట్ల అవగాహన పెంచడంతో పాటు చిన్న నాటి నుంచే నైతిక విలువలను పెంపొందించి బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ..కేంద్ర మహిళా,శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ మార్గదర్శకాల మేరకు సెప్టెంబర్ 9 నుంచి అక్టోబర్ 8 వరకు 9వ జాతీయ పోషణ మాసం కార్యక్రమాలు నిర్వహి స్తున్నట్లు తెలిపారు. మన అంగన్‌వాడీ -- మన బాధ్యత" అనే భావనతో అంగన్‌వాడీ కేంద్రాలను కేవలం ప్రభుత్వ సేవలం దించే కేంద్రాలుగా కాకుండా, ప్రజల భాగస్వామ్యంతో పనిచేసే కమ్యూనిటీ కేంద్రాలుగా తీర్చిదిద్దాలని అన్నారు.

# వీఎల్ఎస్ఐ డిజైన్‌లో ఎం.ఎల్. పై ఆదిత్యలో సాంకేతిక సదస్సు

## - హాజరైన తిరుచిరాపల్లి (ఎన్ఐటి) అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బి.చంద్రబాబు నాయక్

**మదనపల్లె (ప్రజా సీమ) :**

పుంగనూరు రోడ్డులోని అదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ మదనపల్లెలోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ (ఈసిఈ) విభాగం ఆధ్వర్యంలో బుధవారం చివరి సంవత్సరం బీటెక్ ఈసీఈ విద్యార్థుల కోసం "ఇంటిగ్రేటింగ్ మెషిన్ లెర్నింగ్ ఇంటు వీఎల్ఎస్ఐ డిజైన్ ఫ్లో అండ్ ఆర్.టి.ఎల్ జిడి ఎస్ఐఐ ఆటోమేషన్" అనే అంశంపై సాంకేతిక సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యవక్తగా హాజరైన తమిళనాడు తిరుచిరాపల్లి (ఎన్ఐటి) అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బి.చంద్రబాబు నాయక్ తమిళనాడు మాట్లాడుతూ ఆధునిక సెమీకండక్టర్ పరిశ్రమలో మెషిన్ లెర్నింగ్ (ఎం.ఎల్),వీఎల్ఎస్ఐ డిజైన్ ఆటోమేషన్,ఆర్టీఎల్ డిజైన్ నుంచి జిడిఎస్ఐఐ వరకు డిజైన్ ఫ్లో వంటి సాంకేతిక అంశాలు కీలకంగా మారుతున్నాయని తెలిపారు.చిప్ డిజైన్ ప్రక్రియలో మెషిన్ లెర్నింగ్‌ను సమర్థవంతంగా అనుసంధానం చేయడం ద్వారా డిజైన్ ఆటోమేషన్,ఆప్టిమైజేషన్, పనితీరు,సామర్థ్యాన్ని మరింత మెరుగుపరచవచ్చని వివరించారు.అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాయుడు పేయ్యాల మాట్లాడుతూ పరిశ్రమలో వస్తున్న ఆధునిక సాంకేతిక పరిణామాలను విద్యార్థులకు పరిచయం చేయడంలో ఇలాంటి నిపుణుల సాంకేతిక సదస్సులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఆర్.రామమోహన్ రెడ్డి,ప్రెసిడెంట్ ఎం.నాగమల్లా రెడ్డి,డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగా రెడ్డి,ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ కె.వి.వరప్రసాద్ తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.అనంతరం ముఖ్య వక్త డాక్టర్ బి.చంద్రబాబు నాయక్ ను కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది.




# అత్యంత వైభవోపేతంగా దసరా ఉత్సవాల ఏర్పాట్లు..ఆహ్వాన పుస్తకాలు ఆవిష్కరణ

## - ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్

**వేంపల్లె ప్రజాసీమ:**

అత్యంత వైభవోపేతంగా దసరా ఉత్సవాల ఏర్పాట్లు చేసినట్లు వేంపల్లె ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్ వెల్లడించారు. బుధవారం స్థానిక శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో దసరా శరన్నవరాత్ర ఆహ్వాన పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 11 నుంచి పది రోజుల పాటు జరిగే దసరా ఉత్సవాల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. దసరా శరన్నవరాత్రుల్లో వాసవిమాత వివిధ అవతరాల్లో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారని, 20వ తేది రాత్రి వివిధ వేషధారణలు, మంగళ వాయిద్యాలు, కనక తప్పెట్లు, విద్యుత్ దీపాల నడుమ వాసవి మాత గ్రామోత్సవాన్ని నిర్వహించనున్నట్లు వివరించారు. వాసవి కళ్యాణ మండపంలో సాంస్కృతిక, తదితర వినోద కార్యక్రమాలను ఏర్పాటు చేశామన్నారు. ఉత్సవాలు భక్తీ శ్రద్ధలతో అత్యంత వైభవోపేతంగా నిర్వహించేలా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో భారీ స్వాగత ముఖ ద్వారాలు, పందిర్లు, దీపాలంకరణ తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, యువజన సంఘం, కళ్యాణ మండపం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# పోషకాహారంతో..ఆరోగ్యకరమైన భవిష్యత్

## - ఐసిడిఎస్ సూపర్వైజర్ సుభద్రమ్మ

**వేంపల్లె ప్రజాసీమ:**

చిన్న పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు సరైన పోషకాహారంతోనే ఆరోగ్యకరమైన భవిష్యత్ దాగి ఉందని ఐసిడిఎస్ సూపర్వైజర్ సుభద్రమ్మ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని రామిరెడ్డిపల్లి గ్రామం అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆరోగ్య పరిరక్షణకు సరైన ఆహారం, అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలు, పౌష్టికాహారం, పిల్లల ఎదుగుదల, గర్భిణీ, బాలింత మహిళలు తీసుకోవాల్సిన పజాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అలాగే అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ భవానీ, పిల్లల తల్లిదండ్రులు, గర్భిణీ, బాలింత మహిళలు తదితరులు పాల్గొన్నారు.




# మెడికల్ కాలేజీలని కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేసింది

## - మదనపల్లె మెడికల్ కళాశాలకు చంద్రగ్రహణం పట్టింది

## - మదనపల్లె వైకాపా సమన్వయకర్త ఎస్.నిసార్ అహ్మద్ విమర్శలు

**మదనపల్లె (ప్రజా సీమ) :**

మదనపల్లె ప్రజల చిరకాల ఆకాంక్షగా,ఈ ప్రాంత పేద,మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో నిర్మాణం ప్రారంభించిన ప్రభుత్వ మెడికల్ కాలేజీకి చంద్రగ్రహణం పట్టిందని మదనపల్లె వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎస్.నిసార్ అహ్మద్ తీవ్రంగా విమర్శించారు.బుధవారం ఎస్.నిసార్ అహ్మద్ ఆధ్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మదనపల్లె ప్రభుత్వ మెడికల్ కాలేజీని సందర్శించి అక్కడి నిర్మాణ పనులు,మౌలిక వసతులను పరిశీలించారు.వైఎస్ జగన్ హయాంలో మదనపల్లెకు మెడికల్ కాలేజీని మంజూరు చేసి జూన్ 2022లో 95 ఎకరాల విలువైన భూమిని కేటాయించి,85 కోట్లు ఖర్చు చేసి నిర్మాణం ఒక కొలిక్కి వస్తున్న తరుణంలో దురదృష్టవశాత్తు జగన్ మోహన్ రెడ్డి ఓడిపోవడంతో,ఈ కళాశాల పూర్తి అయితే ఆయనకు పేరు వస్తుందని పూర్తిగా నిర్లక్ష్యం చేసారని ప్రభుత్వ మెడికల్ కాలేజ్ వస్తే 150 మెడిసిన్ సీట్లు 24 పి.జి సీట్లు వస్తాయని పేద విద్యార్థులు,తల్లిదండ్రులు ఆశించారు.24 పిజి సీట్లు వస్తే స్థానికంగా వైద్య నిపుణుల సేవలు మరింత అందుబాటులోకి వస్తాయని ప్రజలు భావించారు.625 పడకల ఆసుపత్రి వస్తే మదనపల్లెతోపాటు అన్నమయ్య జిల్లా ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని,మరి ఈ హామీలు ఎప్పుడు ఆచరణలోకి వస్తాయని ఆయన ప్రశ్నించారు.మదనపల్లెకు వచ్చిన ఈ మెడికల్ కాలేజీ ప్రజల ఆస్తి.ఇది ఏ పార్టీకి చెందిన ఆస్తి కాదు.పేదల పిల్లలు డాక్టర్లు కావాలి,పేదలకు మెరుగైన వైద్యం అందాలి అదే ఈ కళాశాల లక్ష్యం.అలాంటి ప్రజా ప్రాజెక్టును రాజకీయ కక్షలు,అనాలోచిత నిర్ణయాలతో ఆలస్యం చేయడం మదనపల్లె ప్రజలకు అన్యాయమని,పిపిపి విధానంలో కూడా ఎవరూ ముందుకు రాకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని నిసార్ అహ్మద్ విమర్శించారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి విఎస్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ ఈశ్వర్ నాయక్,బయ్యా రెడ్డి,నరసింహులు నాయుడు,ముజీబ్,వడిగల శ్రీకాంత్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# ఎల్లింకివారిపల్లి హరిజనవాడకు సీసీ రోడ్డు మంజూరు చేయాలి.

## ఎంపీడీవోకు పీలేరు జనసేన ఇంచార్జ్ బెజవాడ దినేష్ వినతి..

**కలకడ ప్రజాసీమ :**

కలకడ మండలంలోని ఎల్లింకివారిపల్లి హరిజనవాడలో సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పనులు చేపట్టాలని కోరుతూ జనసేన పీలేరు నియోజకవర్గ ఇన్చార్జి బెజవాడ దినేష్ కలకడ మండల ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. ఎల్లంకి వారి పల్లి హరిజనవాడలో రహదారి సౌకర్యం సరిగా లేకపోవడంతో స్థానిక ప్రజలు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ముఖ్యంగా వర్షాకాలంలో రోడ్డు బురదమయంగా మారడంతో ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందన్నారు.విద్యార్థులు, వృద్ధులు, మహిళలు, రైతులు ఇబ్బందులు పడుతున్నారని ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఎల్లింకివారిపల్లి హరిజనవాడలో సీసీ రోడ్డు నిర్మాణానికి వెంటనే నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి అధికారులు ప్రాధాన్యం ఇవ్వాలని ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం జనసేన పార్టీ నిరంతరం కృషి చేస్తుందని హరిజనవాడలో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టి స్థానిక ప్రజల సమస్యను పరిష్కరించాలని పీలేరు నియోజకవర్గం జనసేన ఇన్చార్జి బెజవాడ దినేష్ కలకడ మండల ఎంపీడీవో భాను ప్రసాద్ ను కోరారు.వాయల్పాడు ఏఎంసీ డైరెక్టర్ దేపని ప్రభాకర్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధి ఎంతో అవసరమని, ప్రజల ఇబ్బందులను అధికారులు పరిశీలించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కోరారు.జనసేన కలకడ మండల వైస్ ప్రెసిడెంట్ కె. గంగాధర్ ఆధ్వర్యంలో బుధవారం ఈ కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమంలో దినేష్ కుమార్, మల్లికార్జున, ఆంజనేయులు, రామచంద్ర, వెంకటరమణతో పాటు ఎల్లింకివారిపల్లి హరిజనవాడకు చెందిన ప్రజలు పాల్గొన్నారు.




# రైల్వే కోడూరులో టీడీపీ సమన్వయ కమిటీ సమావేశం

## కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా సమష్టిగా పనిచేయాలి: అబ్జర్వర్లు

**పుల్లంపేట ప్రజాసీమ న్యూస్:**

రైల్వే కోడూరు: స్థానిక రాజ్ కన్వెన్షన్ సెంటర్లో టీడీపీ సమన్వయ కమిటీ సమావేశం రైల్వే కోడూరు టీడీపీ ఇంచార్జ్ ముక్కారూ పానందరెడ్డి అధ్యక్షతన, ఎన్నికల జిల్లా అబ్జర్వర్ నూకసాని బాలాజీ, అబ్జర్వర్ నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు, మాజీ ఇంచార్జ్ కస్తూరి విశ్వనాథ నాయుడు, ఖాదీ గ్రామీణ శాఖ చైర్మన్ కే.కే.చౌదరి, పంతగాని నరసింహ ప్రసాద్. పుల్లంపేట మండల అధ్యక్షుడు కాపేర్ల చంద్రశేఖర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.సమావేశంలో అబ్జర్వర్లు మాట్లాడుతూ, నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులన్నీ సమష్టిగా, సమన్వయంతో కష్టపడి పనిచేయాలని సూచించారు. నూటికి నూరు శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీతో గెలిపించాలని, ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో మరింత చురుగ్గా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఐదు మండలాల్లో పార్టీని మరింత పటిష్టం చేస్తూ, నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయాన్ని పెంపొందించుకోవాలని, కూటమి అభ్యర్థుల విజయమే ప్రధాన లక్ష్యంగా ప్రతి మండలంలో సమష్టి కృషి చేయాలని సూచించారు. పార్టీ శ్రేణులు ప్రజలకు అందుబాటులో ఉంటూ స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ఇప్పటి నుంచే సమన్వయంతో కార్యాచరణ రూపొందించుకుని కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారని పుల్లంపేట మండల టీడీపీ అధ్యక్షుడు చంద్రశేఖర్ నాయుడు తెలిపారు.ఈ సమావేశానికి పుల్లంపేట మండలం నుండి ఎక్స్ మార్కెట్ కమిటీ చైర్మన్ నేలపాటి రామచంద్రయ్య నాయుడు, ఏఎంసి వైస్ చైర్మన్ చిన్నం శివయ్య, క్లస్టర్ ఇంచార్జ్‌లు ముద్దా సుభాష్ రెడ్డి, చండు ఈశ్వర్ నాయుడు, మాజీ అధ్యక్షులు సుధాకర్ నాయుడు, పోలూరు కృష్ణమ నాయుడు, నారాయణ నాయుడు, ఆదినారాయణ రెడ్డి, వెంకటసుబ్బయ్య యాదవ్, శంకర్ రెడ్డి, భీము శేఖర్ రెడ్డి, మురళి రెడ్డి, కుప్పాల రామకృష్ణయ్య, భీమిశెట్టి నారాయణ, నూకల వెంకటేష్, కాకర్ల ప్రభాకర్, అనపాల చంద్ర, పత్తి నారాయణ, పెద్ది నారాయణ, వెంకట్ సుబ్బయ్య. టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఉత్సాహంగా పాల్గొన్నారు.



# పీలేరు సీయన్ఆర్ డిగ్రీ కళాశాలలో ఏ ఐ, రోబోటిక్స్‌పై అవగాహన వర్క్‌షాప్.

**పీలేరు ప్రజాసీమ:**



విద్యార్థుల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించడంతో పాటు భవిష్యత్ సాంకేతిక అవసరాలకు అనుగుణంగా వారిని తీర్చిదిద్దే లక్ష్యంతో పీలేరులోని సియన్ఆర్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బుధవారం ఒకరోజు సాంకేతిక వర్క్‌షాప్ నిర్వహించారు. స్టెమ్ రోబో కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వర్క్‌షాప్‌లో ప్రథమ సంవత్సరం విద్యార్థులకు కృత్రిమ మేధస్సు, మైక్రో కంట్రోలర్స్, 3డి ప్రింటింగ్, డ్రోన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్ బోర్డులు, ఎంబెడెడ్ సిస్టమ్స్ తదితర ఆధునిక సాంకేతిక అంశాలపై అవగాహన కల్పించారు.ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు సాంకేతిక పరికరాల పనితీరును ప్రత్యక్షంగా వివరించడంతో పాటు వాటి వినియోగం, అవకాశాలు, భవిష్యత్‌లో ఆయా సాంకేతికతలకు ఉన్న ప్రాధాన్యతను వివరించారు.ముఖ్యంగా ఏఐ, రోబోటిక్స్, మైక్రో కంట్రోలర్స్, 3డి ప్రింటింగ్, డ్రోన్ల వంటి సాంకేతికతలను విద్యార్థులు ప్రాక్టికల్‌గా అర్థం చేసుకునేలా శిక్షణ ఇచ్చారు.ఈ సందర్భంగా స్టెమ్ రోబో కంపెనీ మేనేజర్ గణేష్, సాంకేతిక నిపుణుడు మురళీకృష్ణ విద్యార్థులకు వివిధ సాంకేతిక అంశాలను వివరించారు. విద్యార్థులు ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొని ఆధునిక పరికరాల పనితీరును తెలుసుకున్నారు.సాంకేతిక రంగంలో వస్తున్న వేగవంతమైన మార్పులకు అనుగుణంగా విద్యార్థులు నూతన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ చింతల విజయ్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఏఐ, రోబోటిక్స్, డ్రోన్ టెక్నాలజీ, ఆటోమేషన్ వంటి రంగాలకు డిమాండ్ పెరుగుతోందన్నారు.విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తక పరిజ్ఞానానికే పరిమితం కాకుండా ప్రాక్టికల్ నాలెడ్జ్, సృజనాత్మక ఆలోచన, సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.కళాశాలలో ఇలాంటి పరిశ్రమ ఆధారిత వర్క్‌షాప్‌లు, శిక్షణా కార్యక్రమాలను నిరంతరం నిర్వహించడం ద్వారా విద్యార్థులను ఉన్నత విద్య, ఉద్యోగాలు, స్టార్టప్‌లు, పరిశోధన రంగాలకు సిద్ధం చేయడానికి కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు."నేర్చుకోవడం -- నిర్మించడం -- ఆవిష్కరించడం -- అన్వేషించడం" అనే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో సాంకేతికతపై ఆసక్తిని పెంపొందించిందని కళాశాల నిర్వాహకులు తెలిపారు.

ప్రజాసీమ

# అంబేద్కర్ భవనానికి స్థలాన్ని కేటాయించాలి మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణి కుమార్ ...

**పీలేరు ప్రజాసీమ :**

అన్నమయ్య జిల్లా పీలేరు మండలం, బోడుమల్లు వారి పల్లి పంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 652/7, మరియు 11వ లెటర్స్ లో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని గతంలో 2017వ సంవత్సరంలో ఇప్పటి ప్రభుత్వం లోకేష్ కాలనీ కొరకు (2.0000. ఎకరాలు) లను కేటాయించి మిగిలిన 20.00 సెంట్ల భూమిని కమ్యూనిటీ భవనం కొరకు కేటాయించగా ఆ స్థలాన్ని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవన నిర్మాణానికి కేటాయించాలని మాలమహానాడు, మీర్రా, నాయకులు ప్రభుత్వాన్ని మరియు స్థానిక అధికారులను కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీలేరు మండల పరిధిలో దళిత, బహుజన వర్గాల ప్రజలు సామాజిక కార్యక్రమాలు, సమావేశాలు నిర్వహించుకోవడానికి సరైన భవనం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వే నెంబర్ 652లో అందుబాటులో ఉన్న ప్రభుత్వ స్థలం అంబేద్కర్ భవనానికి ఎంతో అనుకూలంగా ఉంటుందని వారు పేర్కొన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత, బహుజన రక్షకుడు అయిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పేరుతో నిర్మించే ఈ భవనం సమాజంలోని అన్ని వర్గాలకూ, ముఖ్యంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి, వారి చైతన్యానికి వేదికగా నిలుస్తుందని తెలిపారు.కాబట్టి అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సర్వే నెంబర్ 652 స్థలాన్ని అంబేద్కర్ భవనానికి కేటాయిస్తూ తగిన ఉత్తర్వులు జారీ చేయాలని,దీనిపై త్వరలో స్థానిక



శాసనసభ్యుల దృష్టికి తీసుకెళ్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్,మీర్రా సీనియర్ నాయకులు నడిమికండ్రిగ సుధాకర్ బాబు, మాలమహానాడు రాయలసీమ జిల్లాల కార్యదర్శి నగరిమడుగు సుభాష్ తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడీ 8వ రాష్ట్ర మహాసభలకు కరపత్రాల విడుదల

## ప్రతి కార్యకర్త పాల్గొని జయప్రదం చేయాలని సరోజనమ్మ పిలుపు

**పుల్లంపేట ప్రజా సీమన్యూస్:**

తిరుపతిజిల్లాపుల్లంపేటమండలకేంద్రంలో చిత్తూరులోజరిగేఅంగన్వాడీ8వరాష్ట్రమహాస భలకుసంబంధించినకరపత్రాలనువిడుదల చేశారు. ఈ మహాసభలు అక్టోబర్31 ,నవంబర్1వతారీఖుననిర్వహించనున్నట్లు నాయకులు తెలిపారు.ఏఐటీయూసీ అనుబంధ సంఘం అంగన్వాడీరాష్ట్ర ఉపాధ్యక్షురాలుసరోజనమ్మఆధ్వర్యంలోనిర ్వహించినఈకార్యక్రమంలోఅంగన్వాడీనాయ ంకులులక్ష్మీదేవి,ఉమా,జ్యోతి,నాగమణిమ్మత దితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగారాష్ట్రఉపాధ్యక్షురాలుసరోజనమ ్మమాట్లాడుతూ,అంగన్వాడీలో పనిచేస్తున్న ప్రతి కార్యకర్త రాష్ట్ర నాయకులఅధ్యక్షతనజరుగుతున్నఈమహా సభనుజయప్రదంచేయాలనిపిలుపునిచ్చారు . అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకుల సమస్యలను రాష్ట్ర స్థాయిలో బలంగా లేవనెత్తడమే ఈ మహాసభల ముఖ్య ఉద్దేశ్యమని ఆమె తెలిపారు.అంగన్వాడీ ఉద్యోగులకు కనీస వేతనాలు పెంచడం, ఉద్యోగ భద్రత కల్పించడం, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం, పెన్షన్, ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సామాజిక భద్రతా ప్రయోజనాలు కల్పించడం వంటి సమస్యలపై ఈ మహాసభలలో చర్చించి,



తగిన నిర్ణయాలు తీసుకోనున్నట్లు ఆమె పేర్కొన్నారు.ఈ మహాసభలకు జిల్లా నలుమూలల నుంచి అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు, యూనియన్ నాయకులు పెద్ద ఎత్తున హాజరుకావాలని, ప్రతి ఒక్కరూ పాల్గొని మహాసభను విజయవంతం చేయాలని సరోజనమ్మ పిలుపునిచ్చారు.

# పంచాయతీకీ ఆదాయం వచ్చేలా పని చేయాలి

## - లేఔట్లపై అధికారులు చర్యలు తీసుకోవాలి

## - ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి

**వేంపల్లె ప్రజాసీమ:**

పంచాయతీకీ ఆదాయం వచ్చేలా అధికారులు పని చేయాలని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సూచించారు. బుధవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో డిడిఓ వెంకట సుబ్బయ్యతో కలిసి ఆయా సమస్యలపై ఆరాతీసారు. అంతేకాకుండా సిబ్బందికి సంబంధించిన ఇపిఎఫ్ నిధులు, అరియర్స్, ఎల్ఐసి, జీతాల సమస్య త్వరలోనే పరిష్కార మార్గం చూపుతామని, కార్మికులు కూడా తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలని ఆదేశించారు. గతంలో పనిచేసిన అధికారులు ప్రజలు కట్టిన ఆయా పన్నుల వసూళ్ల డబ్బులను పంచాయతీలో జమ చేయకుండా పోవడం వల్ల ఆ నిధులు దుర్వినియోగం అయినట్లు తెలిపారు. దీంతో విచారణ చేపట్టి బాధ్యులైన అధికారులపై సస్పెన్షన్ వేటు కూడా వేయడం జరిగిందన్నారు. దీంతో పాటు పనిచేస్తున్న పారిశుధ్య సిబ్బందికి ఇతర కార్మికులకు నెల నెల జీతాలు ఇవ్వని దుస్థితి నెలకొందన్నారు. ఇప్పుడిప్పుడే పంచాయతీ గాడిన పడుతుందని, సిబ్బందికి చెందిన ఇపిఎఫ్, ఎల్ఐసి డబ్బులు రూ. 69 లక్షలు కుట్టకుండా గతంలో పనిచేసిన అధికారులు నిర్లక్ష్యం చేయడం వల్ల కార్మికులు ఆందోళన చేస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే వీటి పరిష్కారం అవుతాయని హామీ ఇచ్చారు. ఇంటి పన్నులు స్వర్ణ పంచాయతీ పోర్టల్ లో చెల్లించి రసీదు పొందాలని ప్రజలకు సూచించారు. పంచాయతీ నిధులు దుర్వినియోగం కాకుండా ఉండేందుకు ఏపి సిఎం చంద్రబాబు, డిసిఎం పవన్ కళ్యాణ్ స్వర్ణ గ్రామ పంచాయతీ పోర్టల్ ని ఏర్పాటు చేశారన్నారు. స్థానిక పార్క్ కు సంబంధించి ఆదాయం వచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, రియల్ ఎస్టేట్ వ్యాపారులు పంచాయతీకి



డబ్బులు చెల్లించకుండా అనధికార ప్లాట్లు వేస్తున్నారని వీటిపై కూడా చర్యలు చేపట్టాలని, పంచాయతీ అభివృద్ధి కోసం కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. రాజకీయ పరంగా తాము అండగా ఉంటామని ఎమ్మెల్సీ హామీ ఇచ్చారు. అందరి సమిష్టి కృషితో వేంపల్లె పంచాయతీని స్వర్ణ పంచాయతీగా తీర్చిదిద్దుతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కుళాయమ్మ, డిప్యూటీ ఎంపిడిఓ రమణయ్య, ఇఓ కవిత, జనసేన సమన్వయకర్త డా.హరిష్, టిడిపి నాయకులు జీవి రమణ, ఏమిరెడ్డి కృష్ణారెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, ఆర్వీ రమేష్, భాస్కర్ రెడ్డి, పోతిరెడ్డి శివ, తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యాలు పెంచుకొని ఉద్యోగ సాధనలో విజయం సాధించాలి

## - మిట్స్ వర్సిటీలో ఉద్యోగ సన్నద్ధతపై అతిథి ఉపన్యాసం

**మదనపల్లె (ప్రజా సీమ) :**

మదనపల్లె సమీపంలో గల (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (డేటా సైన్స్) విభాగం వారు మిట్స్ అల్యూమిని రిలేషన్స్ సెల్ వారి ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు కాలేజీ నుంచి కార్పొరేట్‌కు అనే అంశంపై ఉద్యోగ మరియు కెరీర్ ఆపర్చునిటీలపై అతిధి ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మిట్స్ పూర్వ విద్యార్థి మరియు బెంగళూరుకు చెందిన యాక్సెంచర్ సంస్థలో అసోసియేట్ సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా పనిచేస్తున్న బి.జగన్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు పరిశ్రమ అవసరాలు,ఉద్యోగ అవకాశాలు,ప్లేస్‌మెంట్‌కు సిద్ధమయ్యే విధానంపై విలువైన సూచనలు అందించారు.కళాశాల విద్య నుంచి కార్పొరేట్ రంగంలోకి మారే క్రమంలో విద్యార్థులు మూడో సంవత్సరం నుంచే ప్లేస్‌మెంట్‌కు ప్రణాళికాబద్ధంగా సిద్ధం కావాలన్నారు.ప్రేరణ,అవగాహన,సన్నద్ధత,గుర్తింపు అనే నాలుగు ప్రధాన అంశాల ఆధారంగా విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు.విద్యార్థులు తమ ప్రస్తుత నైపుణ్యాలను అంచనా వేసుకుని,లోపాలను గుర్తించి వాటిని అధిగమించేందుకు కృషి చేయాలన్నారు.ముఖ్యంగా పైథాన్,ఎస్.క్యూ.ఎల్,డేటా స్ట్రక్చర్స్ అండ్ అల్గారిథమ్స్,డేటా సైన్స్ వంటి ప్రాథమిక మరియు పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాలపై పట్టు సాధించాలన్నారు.డేటా అనలిటిక్స్,డేటా సైన్స్,డేటా ఇంజినీరింగ్,సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్,బిజినెస్ ఇంటెలిజెన్స్,క్లౌడ్ మరియు డేటా సంబంధిత విభాగాల్లో ఉన్న వివిధ కెరీర్ అవకాశాలను వివరించారు.విద్యార్థులు నేర్చుకున్న సాంకేతిక నైపుణ్యాలను ఆచరణాత్మక ప్రాజెక్టుల రూపంలో ప్రదర్శించాలని,తమ ప్రతిభను రెజ్యూమ్,లింక్డ్ఇన్,గిట్‌హబ్ వంటి వేదికల ద్వారా ప్రొఫెషనల్‌గా ప్రదర్శించుకోవాలన్నారు.కేవలం ఒక నైపుణ్యాన్ని తెలుసుకోవడం మాత్రమే కాకుండా,దానిని ఆచరణలో పెట్టడం,తమ ప్రతిభను ప్రాజెక్టుల ద్వారా నిరూపించడం,ఇంటర్వ్యూలో సమర్థవంతంగా వివరించడం ద్వారా ఉద్యోగ అవకాశాలను పొందవచ్చని తెలిపారు.విద్యార్థుల కోసం 300 రోజుల ప్లేస్‌మెంట్ రోడ్‌మ్యాప్,అభ్యసించాల్సిన వివిధ వనరులు,అలాగే మొదటి ఏడు రోజుల్లో చేపట్టాల్సిన కార్యాచరణ ప్రణాళికను వివరించారు.విద్యార్థులు తమ విద్యాభ్యాసానికి ఆటంకం కలగకుండా ప్రతిరోజూ క్రమబద్ధంగా ప్లేస్‌మెంట్ సన్నద్ధతకు సమయం కేటాయించాలన్నారు.ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ కుసుమ,అల్యూమిని రిలేషన్స్ ఆఫీసర్ డాక్టర్ జి.గుత్తి నాగాశ్వేత,కో-ఆర్డినేటర్,జి కిరణ్ కుమార్,విద్యార్థులు పాల్గొన్నారు.





# యువత భవిష్యత్ కి కూటమి ప్రభుత్వం భరోసా

## - టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి

**వేంపల్లె ప్రజాసీమ:**

రాష్ట్రంలోని యువత భవిష్యత్ కి టిడిపి కూటమి ప్రభుత్వం భరోసాగా నిలుస్తోందని టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విధ్యార్థులు, నిరుద్యోగ యువత సంక్షేమానికి ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో ఉన్నత విద్యను అభ్యసించే విధ్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ప్రధానంగా ఎంబిఏ, ఎంసీఏ, ఎంటెక్ తదితర పీజీ కోర్సులకు ఫీజు రీయింబర్స్మెంట్ విషయంలో తీవ్రంగా నష్టపోయారన్నారు. ప్రస్తుతం టిడిపి కూటమి ప్రభుత్వం ఉన్నత విద్యను ప్రోత్సాహించే దిశగా ఫీజు రీయింబర్స్మెంట్ అమలు చేస్తోందన్నారు. అలాగే రాయలసీమ ప్రాంతానికి పరిశ్రమలు, పెట్టుబడులు, స్కిల్ డెవలప్మెంట్ ద్వారా యువతకు అవసరమైన నైపుణ్య శిక్షణ అందించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చిత్తశుద్ధితో పని చేస్తోందన్నారు.




# రెండవ రోజు కొనసాగిన నమో సేవా సంకల్పయాత్ర

## బిజెపి నేతలను ఘనంగా సత్కరించిన, టిడిపి మహిళా నేత కోటపాటి సుబ్బమ్మ

**సిద్ధవటం ప్రజా సీమ**

భారత ప్రధాని నరేంద్ర మోడీ 25, సంవత్సరాల ప్రజాసేవ ప్రస్థాన్నాన్ని పురస్కరించుకొని కడప నుండి ఒంటిమిట్ట దేవాలయం వరకు బయలుదేరిన నమో సేవా సంకల్ప పాదయాత్ర మండలంలోని సాయి నగర్ గ్రామం నుండి, ఉప్పరపల్లి మీదుగా బుధవారం పాదయాత్ర టిడిపి నియోజకవర్గ మహిళా నేత కోటపాటి సుబ్బమ్మ బిజేవైఎం రాయలసీమ జోనల్ ఇంచార్జ్, గుడిపాటి సుబ్బరాజు, ను జిల్లా అధ్యక్షులు మల్లికార్జున అనే ఇరువురిని శాలవతో ఘనంగా సత్కరించి పాదయాత్రకు సంఘీభావం తెలిపింది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రగతి కోసం ఎనలేని కృషి చేస్తున్నారని రాష్ట్రంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం టిడిపి జనసేన, బిజెపి పార్టీలు ఐక్యతతో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు ప్రతి ఒకటి అమలుపరిచారని ఏపీ రాష్ట్రానికి దేశ ప్రధాని నరేంద్ర మోడీ అభివృద్ధి కోసం ఆయన చేస్తున్న కృషి ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో రాయలసీమ జోనల్ ఇంచార్జ్, గుడిపాటి సుబ్బరాజు, జిల్లా అధ్యక్షులు మల్లికార్జున తదితర బిజెపి నేతలు పాల్గొన్నారు





# తులసిరెడ్డిని కలిసిన ఎమ్మెల్సీ రామ్ గోపాల్ రెడ్డి

## - శాలువ కప్పి సాదర ఆహ్వానం

**వేంపల్లె ప్రజాసీమ:**

ఏపిసిసి మీడియా ఛైర్మన్, మాజీ రాజ్యసభ సభ్యుడు డా.తులసిరెడ్డిని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి కలిశారు. బుధవారం తులసిరెడ్డి స్వగృహాని విచ్చేసిన ఎమ్మెల్సీకి శాలువ కప్పి సాదర ఆహ్వానం పలికారు. స్థానిక గ్రామ పంచాయతీలో నెలకొని ఉన్న కార్మికుల వివిధ అపరిష్కృతమైన ఇపీఎఫ్, పారిశుధ్య సమస్యలు, రైతు బజార్ లో రైతులు, వినియోగదారులు పడుతున్న ఇబ్బందులు తదితర విషయాలపై ఇరువురు చర్చించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుబ్రమణ్యం, అమర్, ఉత్తన్న, రవీంద్రారెడ్డి, టిడిపి నాయకులు జీవి రమణ, కృష్ణారెడ్డి, సుబ్బారెడ్డి, ఆర్వి రమేష్, శివ, జనసేన నాయకులు హరీష్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.



# ప్రధాని మోడీ నేతృత్వంలో విశ్వగురువుగా భారత్

- మదనపల్లెలో వికసిత్ భారత్ సంకల్ప సభ దిగ్విజయం

- హాజరైన బీజేపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాపు రామచంద్రారెడ్డి

**మదనపల్లె (ప్రజా సీమ) : అన్నమయ్య**

జిల్లా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మదనపల్లి పట్టణంలోని టౌన్ హాల్ నందు బుధవారం వికసిత్ భారత్ సంకల్ప సభ విజయవంతంగా నిర్వహించారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గుజరాత్ ముఖ్యమంత్రిగా మొట్టమొదటిసారిగా అక్టోబర్ 7వ తేదీన ప్రమాణ స్వీకారం చేసి నేటికీ 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా భారత్ సంకల్ప సభను నిర్వహించడం జరుగుతుందని అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు పులి నరేంద్ర కుమార్ రెడ్డి అన్నారు.గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుండి ఈరోజు వరకు సెలవు అనేది తీసుకోకుండా నిరంతరం దేశ అభివృద్ధికి కృషి చేస్తున్న వ్యక్తి నరేంద్ర మోడీ అని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2047 నాటికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో భారతదేశం అన్నిరంగాల్లో అభివృద్ధి చెంది ప్రపంచానికి మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు.సమావేశం అనంతరం బిజెపి కార్యకర్తలు మద్దతుదారులందరూ టౌన్ హాల్ నుండి అన్నమయ్య సర్కిల్ వరకు స్కూటర్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యల్లంపల్లి ప్రశాంత్,విజయభారతి విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఎన్.సేతు,జిల్లా ప్రధాన కార్యదర్శులు గోల్డెన్ వ్యాలీ రమణారెడ్డి,మదన్మోహన్ బాబు,భువనేశ్వరి సత్య,జిల్లా కార్యదర్శి బర్నేపల్లి రవికుమార్,రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శి పురుషోత్తం,బిజెపి నాయకులు విష్ణు చైతన్య,ఆకుల కృష్ణమూర్తి,వరదారెడ్డి నారదా రెడ్డి,జర్మన్ రాజు,నవీన్,శ్రీకాంత్,సాంబశివ తదితరులు పాల్గొన్నారు.






# గంబుషియా చేపలను చెరువులో వదిలిన వైద్య సిబ్బంది !

**పుంగనూరు ప్రజాసీమ :**

జిల్లా మలేరియా అధికారి పంపిణీ చేసిన గంభూషియా చేపలను తూర్పుమొగసాల యు పి హెచ్ సి వైద్యాధికారి , సబ్ యూనిట్ అధికారి ఆధ్వర్యంలో బుధవారంతూర్పుమొగసాల పరిధిలో గల పట్టణ నడిబొడ్డున ఉన్న పుంగమ్మ చెరువు పలమనేరు రోడ్డు లో గల సుబ్బమ్మ చెరువు ,నక్కబండ చెరువు లనందు వదలడం జరిగింది .బహుళార్థ సాధక ఆరోగ్య కార్యకర్త సోమశేఖరాచారి మాట్లాడుతూ దోమల వృద్ధిని నియంత్రించి, దోమల ద్వారా వ్యాపించే మలేరియా వంటి వ్యాధుల నివారణకు గంభూషియా చేపలను చెరువుల్లో వదలడం జరిగింది అన్నారు . ఈ కార్యక్రమంలో పట్టణంలో గల తూర్పుమొగసాల యు పి హెచ్ సి వైద్యాధికారి జయంత్ సాయి , సబ్ యూనిట్ అధికారి గంగయ్య ఫార్మాసిస్ట్ షఫీవుల్లా పాల్గొన్నారు.



# బోయకొండ గంగమ్మ కి ప్రత్యేక పూజలు నిర్వహించిన జనసేన నాయకులు!

**పుంగనూరు ప్రజాసీమ :**

ప్రముఖ శక్తి పుణ్యక్షేత్రమైన శ్రీ బోయకొండ గంగమ్మ ఆలయం నందు అమ్మవారికి బుధవారం ప్రధాని నరేంద్ర మోడీ 25 సంవత్సరాల ప్రజా ప్రస్థానం సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు నియోజకవర్గ జనసేన నాయకులు వేణుగోపాల్ రెడ్డి సహకారంతో జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ చిన్న రాయల్, బిజెపి నాయకుల ఆధ్వర్యంలో .దేశ సేవలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం మరింత బలోపేతం కావాలని,వికసిత్ భారత్ సంకల్పం సాకారం కావాలని,దేశం మరింత బలమైన, సుసంపన్నమైన, ఆత్మనిర్భర భారతదేశంగా అభివృద్ధి చెందాలనిఅమ్మవారి ఆశీస్సులు ప్రధాని నరేంద్ర మోదీ కి లభించాలని, ఆయనకు ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు, శక్తి సామర్థ్యాలు ప్రసాదించాలనిఅమ్మవారి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ టీం గంగా, దివాకర్, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ మణికంత, శ్రీకాంత్ కూటమి నాయకులు పాల్గొన్నారు



# పీలేరు ప్రజల తాగునీటి సమస్యపై ఎంపీడీవో స్పష్టత ఇవ్వాలి

పీలేరు మండలంలో అసలు నీటి కొరత ఉందా

ఉంటే అధికారులు తీసుకుంటున్న చర్యలేంటి

ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల అమృత్ తేజ.

**పీలేరు ప్రజాసీమ :**



పీలేరు మండలంలోని కొన్ని ప్రాంతాల్లో ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని, నీటి అవసరం ఉన్న ప్రాంతాలకు దాతలు ముందుకు వచ్చి నీటి ట్యాంకర్ల ద్వారా నీటిని అందిస్తున్నారని గత కొన్ని రోజులుగా పత్రికల్లో వార్తలు వస్తున్నాయని ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల అమృత్ తేజ పేర్కొన్నారు.ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో దాతలు ముందుకు వచ్చి నీటిని అందించడం అభినందించాల్సిన విషయమని ఆయన అన్నారు.అయితే అసలు పీలేరు మండలంలో తాగునీటి కొరత ఉందా? లేదా? అనే విషయంపై ఎంపీడీవో ప్రజలకు స్పష్టత ఇవ్వాలని కోరారు.ఒకవేళ నిజంగా తాగునీటి కొరత ఉంటే, ఏయే ప్రాంతాల్లో నీటి సమస్య ఉంది, ఆయా ప్రాంతాలకు అధికార యంత్రాంగం ఎలాంటి నీటి సరఫరా చర్యలు చేపడుతోంది, ప్రస్తుతం ఎన్ని ట్యాంకర్ల ద్వారా నీటిని అందిస్తున్నారు, ఎంతమంది ప్రజలకు నీరు అందుతోంది, సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు అనే వివరాలను ఎంపీడీవో వెల్లడించాలని కోరారు.అలాగే పీలేరు ఎమ్మెల్యే కూడా ఈ అంశంపై స్పందించి, మండలంలోని తాగునీటి పరిస్థితిపై అధికారులతో సమీక్ష నిర్వహించి, ప్రజలకు అవసరమైన నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని మద్దెల అమృత్ తేజ కోరారు.తాగునీరు ప్రజల ప్రాథమిక అవసరం. దాతల సేవకు అభినందనలు. అయితే తాగునీటి సమస్యపై వాస్తవ పరిస్థితిని ప్రజలకు తెలియజేసి, అవసరమైన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగంపై ఉంది అని ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల అమృత్ తేజ పేర్కొన్నారు.

# లేబర్ కార్డుతో అనేక ప్రయోజనాలు

- జిల్లా అధ్యక్షుడు బి.రామాంజనేయులు

**వేంపల్లె ప్రజాసీమ:**

ప్రభుత్వం జారీ చేసిన లేబర్ కార్డుల ద్వారా అనేక ప్రయోజనాలను భవన నిర్మాణ కార్మికులు పొందవచ్చని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బి.రామాంజనేయులు వెల్లడించారు. బుధవారం భవన నిర్మాణ రంగ సంస్థల్లో పని చేస్తున్న కార్మికులకు ఆయన చేతుల మీదుగా లేబర్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్డు ఉండటం వల్ల కార్మికులతో పాటు వారి కుటుంబ సభ్యులకు ప్రయోజనం ఉంటుందని, ప్రమాదవశాత్తు ఏదైనా సంఘటనలు జరిగినప్పుడు ఆర్థిక సహాయాలు అందించేందుకు ఉపయోగ పడుతుందన్నారు. అలాగే కార్మిక కుటుంబాల్లో వివాహ, ప్రసవ, అంతక్రియల ఖర్చులకు రూ. 20 వేల చొప్పున ఆర్థిక ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. భవన నిర్మాణ కార్మికులకు మరింత అండగా నిలిచేలా ప్రభుత్వం అదనపు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలాజీ, నాగేశ్వరరావు, బాషా, బాబా, ఫక్రుద్దీన్, శివ, శీను, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**పిఠాపురం : (ప్రజా సీమ )**

పిఠాపురంలోని ఆర్ఆర్బీ హెచ్ఆర్ జూనియర్ కళాశాల, హైస్కూల్‌లో చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మంగళవారం పిఠాపురం మహారాజా వారి కోటలోని రెడ్డి రాజా కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ప్రముఖుడు బొజ్జ వీరవెంకట అప్పారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి వివిధ బ్యాచ్‌లకు చెందిన సుమారు 180 మంది పూర్వ విద్యార్థులు హాజరయ్యారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ విద్యాభ్యాస కాలం నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆత్మీయంగా కలుసుకున్నారు. పాత మిత్రులను కలుసుకోవడం ఆనందంగా ఉందని, విద్యాసంస్థలో గడిపిన రోజులు మరుపురానివని పలువురు పేర్కొన్నారు.అనంతరం ఆర్ఆర్బీ హెచ్ఆర్ విద్యాసంస్థల పూర్వ విద్యార్థుల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బొజ్జ వీరవెంకట అప్పారావు, ఉపాధ్యక్షుడిగా పైడా సత్యనారాయణ, కార్యదర్శిగా చక్రవర్తుల సూర్యారావు, కోశాధికారిగా తోట ఏడుకొండలు ఎన్నికయ్యారు.కార్యవర్గ సభ్యులుగా చెక్క రామకృష్ణ, కే. శ్రీనివాస్ రెడ్డి, పెండ్యాల సుదర్శనరావు, కొట్టెం రాంబాబు, పైండా శ్రీనివాసరావు, తాటికొండ సత్యనారాయణ, రెడ్డెం సత్యనారాయణమూర్తి, చక్రవర్తుల జగన్నాథరావు, పేకేటి రమేష్, కొట్టెం మోహన్‌రావు, బాలెం నూకరాజు, దూల కృష్ణ తదితరులను ఎన్నుకున్నారు. పట్టణ ప్రముఖులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్న ఈ సమ్మేళనం ఆత్మీయ వాతావరణంలో జరిగింది.



ప్రజాసీమ

# కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అరెస్ట్ ప్రజాస్వామ్య విరుద్ధం

- ఖండించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.కె బాషా,కొండపల్లి ఆనంద్

**మదనపల్లె (ప్రజా సీమ)**

: ఓట్ చోరీపై డిల్లీలో జంతర్ మంతర్ వద్ద ఇండియా కూటమి ఆధ్వర్యంలో జరిగిన నిరసనలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీని అరెస్ట్ చేయడం దుర్మార్గమని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ ఎపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కె బాషా,అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొండపల్లి ఆనంద్ లు ఖండించారు.ఈ సందర్భంగా బుధవారం స్థానిక ఎస్.కె బాషా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్రంలో ఎన్డిఏ కూటమికి అనుకూలంగా దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఓట్ చోరీ జరుగుతొందని గత కొంత కాలంగా రాహుల్ గాంధీ ప్రజలను జాగృతం చేశారని,ఈనాడు అది నిజమేనని బయట పడటంతో యావత్ దేశం దీనిపై అప్రమత్తమైందన్నారు.విపక్ష పార్టీలు అన్ని భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ తీసుకుంటున్న నిర్ణయాలను ప్రశ్నిస్తూ,రాజీనామా చేయాలని డిమాండ్ చేయడం జరుగుతోందన్నారు.ఇప్పటికే దేశ వ్యాప్తంగా 13.50 కోట్ల ఓట్లు తొలగించినట్లు అదికారికంగా లెక్కలు చెబుతున్నాయిని,ఇవి మరింత ఎక్కువగా వుండే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ఇందుకు బాధ్యత వహిస్తూ ప్రధాన ఎన్నికల కమీషనర్ జ్ఞానేశ్వర్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సాదిక్ అలీ పాల్గొన్నారు.



# టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుతో టిడిపి నేతలు భేటీ

టిడిపి నాయకులు పార్ల రాం ప్రసాద్

**సిద్దవటం(ప్రజా సీమ)**

టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావు తో రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం టిడిపి రాష్ట్ర కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశామని సిద్దవటం వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ప్రతినిధి శ్రీనివాసులు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రమైన సిద్దవటం లో బుధవారం మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి జగన్ మోహన్ రాజు ఆధ్వర్యంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావు తో స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించామని అందరూ కలిసికట్టుగా పనిచేసి కూటమి అభ్యర్థులను గెలుపే లక్ష్యంగా పనిచేయాలని తెలిపారు అన్నారు ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి పార్ల రాంప్రసాద్ పాల్గొన్నారు



# అభివృద్ధి పనులపై కడారి తమ్మయ్య నాయుడు పర్యవేక్షణ

**గొల్లప్రోలు : (ప్రజా సీమ )**

గొల్లప్రోలు పట్టణ పరిధిలోని 6వ వార్డులో పాత పోస్ట్ ఆఫీస్ వీధిలో జరుగుతున్న డ్రైనేజీ నిర్మాణ పనులను జనసేన పార్టీ నాయకులు కడారి తమ్మయ్య నాయుడు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించాలనే లక్ష్యంతో జరుగుతున్న ఈ పనుల పురోగతిని ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కడారి తమ్మయ్య నాయుడు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజా సమస్యల పరిష్కారంపై జనసేన ప్రత్యేక దృష్టి సారించిందని గుర్తుచేశారు. 6వ వార్డులో సుదీర్ఘకాలంగా వేధిస్తున్న డ్రైనేజీ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, పనులు వేగవంతమయ్యేలా ప్రత్యేక చొరవ తీసుకున్నట్లు తెలిపారు. నిర్మాణ పనుల్లో ఎక్కడా రాజీ పడకుండా నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, అధికారులు, కాంట్రాక్టర్లు సమన్వయంతో వ్యవహరించి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన సూచించారు.ముఖ్యంగా వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని మురుగునీరు సజావుగా సాగిపోయేలా శాశ్వత చర్యలు చేపట్టాలని కోరారు. నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి జనసేన తరపున నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.





# వసతి గృహాల్లో మెరుగైన సదుపాయాలు కల్పించాలి

## - ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా ఆదేశం

మదనపల్లె (ప్రజా సీమ) :

పట్టణంలోని నీరుగట్టువారిపల్లి నందు గల ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాన్ని కుటుంబ పార్టీల నేతలతో కలిసి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆకస్మికంగా తనిఖీ చేశారు.రెండు రోజుల క్రితం కురిసిన వర్షానికి హాస్టల్ భవనం ఉరవడంతో విద్యార్థులు రాత్రి నిద్రలేకుండా వర్షం నీటిలో తడుస్తూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు సోషల్ మీడియాలో వైరల్ అయిన వీడియోలో చూసినట్లు, ఎదుర్కొన్న సమస్యలను హాస్టల్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.హాస్టల్ వార్డెన్,సిబ్బందిని విచారించారు.హాస్టల్లో అందుతున్న సౌకర్యాలను విద్యార్థులను అడిగి తెలుసుకుని,విద్యార్థులకు కావలసిన సౌకర్యాలు చేపట్టే విధంగా వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఉరుస్తున్న హాస్టల్ భవనాన్ని వెంటనే హాస్టల్ భవనానికి మరమ్మతులు చేసి రంగులు వేయించా ల్సిందిగా ఆదేశించారు .మధ్యాహ్న భోజనం బాగుందా అంటూ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సోషల్ మీడియాలో వచ్చిన కథనాలను దృష్టిలో పెట్టుకొని నేడు హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగిందని,రెండు రోజుల క్రితం కురిసిన వర్షాలకు తడుస్తూ విద్యార్థులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తను దృష్టికి రావడంతో చాలా బాధ కలిగించిందని,వెంటనే మరమ్మతులు చేపట్టి విద్యార్థులకు మెరుగైన వసతి ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు



ఆదేశించడం జరిగిందని,హాస్టల్ అద్దె భవనంలో ఉందని,నూతన భవన నిర్మాణం కోసం చర్యలు తీసుకోనున్నట్లు విద్యార్థులకు ఎమ్మెల్యే హామీఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతోపాటు తెలుగుదేశం నాయకులు రామిశెట్టి కృష్ణ (కమలామ్రి) ,రామిశెట్టి నీలకంఠ,రాటకొండ శ్రీనివాసులు నాయుడు,బీదం గురునాథ్ యాదవ్,రామిశెట్టి రత్నమయ్య,నవీన్ చౌదరి,రామిశెట్టి రెడ్డి కేశవ,ఆదిల్,రమేష్ రెడ్డి,మంజునాథ్,జాఫరున్నీషా తదితరులు పాల్గొన్నారు.

# ఆర్కేవ్యాలి విధ్యార్ధులతో ఎమ్మెల్సీ ముఖాముఖి

## - విద్యా, సదుపాయం, మెస్ సౌకర్యాలపై ఆరా
## - ఎమ్మెల్సీ దృష్టికి పలు కీలక అంశాలు
## - పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడుతాం
## - ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి





వేంపల్లె ప్రజాసీమ:

ఇడుపులపాయలోని ఆర్కేవ్యాలి ట్రిపుల్ ఐటీ విద్యార్థులతో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ముఖాముఖిగా మాట్లాడారు. బుధవారం ఆర్కేవ్యాలి క్యాంపస్ ని ఎమ్మెల్సీ సందర్శించారు. అనంతరం క్యాంపస్ లో అందుతున్న విద్యా, సదుపాయాలు, మెస్ సౌకర్యాలపై విధ్యార్థులను అడిగి ఆరాతీసారు. విధ్యార్థులు కూడా తమకు అందుతున్న వివిధ సదుపాయాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే క్యాంపస్ డైరెక్టర్ ప్రొఫెసర్ విజయ్ ప్రకాష్, పరిపాలన అధికారిణి రత్నకుమారి పలు కీలక అంశాలపై ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లారు. అసంపూర్తిగా ఉన్న ఆడిటోరియం నిర్మాణ పనులు, ఆసుపత్రికి అవసరమైన మందుల కొరత, ఇతరత్రా మౌలిక వసతులు, అభివృద్ధి తదితర పెండింగ్ సమస్యలను వివరించారు. దీంతో సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి అవసరమైన చర్యలకు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

# చిన్నారిని ఆశీర్వదించిన జనసేన నాయకుడు కడారి తమ్మయ్య నాయుడు





గొల్లప్రోలు: (ప్రజా సీమ )

పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు పట్టణానికి చెందిన జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు ఠాగూర్ శ్యామ్ సింగ్ గారి కుమార్తె పుష్పాలంకరణ వేడుకకు హాజరయ్యారు. ఈ సందర్భంగా గొల్లప్రోలు జనసేన నాయకుడు శ్రీ కడారి తమ్మయ్య నాయుడు కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.చిన్నారి భవిష్యత్తు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా మాట్లాడి వేడుక వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గొల్లప్రోలు మండలానికి చెందిన పలువురు జనసేన నాయకులు, జనసైనికులు, కుటుంబ సభ్యులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

# జ్యోతి కంపెనీలో విజిలెన్స్ తనిఖీలు..

## రూ.1.42 కోట్ల సరుకు స్వాధీనం

## కడప రీజనల్ విజిలెన్స్ ఎస్పీ వెంకట రామాంజనేయులు

కడప/ప్రొద్దుటూరు, అక్టోబర్ 7 (ప్రజా సీమ):



కడప విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పి వెంకట రామాంజనేయులు ఆదేశాల మేరకు కడప విజిలెన్స్ అధికారులు, ఆహార భద్రతా అధికారులు బుధవారం ప్రొద్దుటూరు మండీ బజార్ రోడ్డులోని జ్యోతి ఒ కంపెనీలో తనిఖీలు నిర్వహించారు. ధనియాల మెరుపు, భౌతిక నాణ్యత పెంచేందుకు రసాయనాలు వినియోగిస్తున్నారన్న సమాచారంతో చేపట్టిన తనిఖీల్లో సంస్థ నిర్వాహకుడు జి. వినయ్ పాత ధనియాలకు మెరుపు తెచ్చేందుకు సోడియం మెటా బైసల్ఫేట్ కలుపుతున్నట్లు, శనగ గింజలను అనుమానాస్పదంగా నిల్వ ఉంచినట్లు అధికారుల వద్ద వెల్లడించినట్లు తెలిపారు. ధనియాలు, వేయించిన శనగపప్పు నుంచి నాలుగు నమూనాలను సేకరించి విశ్లేషణకు పంపారు. తనిఖీల్లో మొత్తం 1,93,540 కిలోల సరుకును, రూ.1,42,22,470 విలువతో స్వాధీనం చేసుకున్నారు. ఇందులో రసాయనాలతో శుద్ధి చేసిన ధనియాలు 17,640 కిలోలు, రసాయనాలు కలపని ధనియాలు 3,650 కిలోలు, వేయించిన శనగపప్పు 1,07,570 కిలోలు, శనగ గింజలు 62,000 కిలోలు, శనగపప్పు 2,680 కిలోలు ఉన్నాయి. నమూనాల విశ్లేషణ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. తనిఖీలో విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి, అగ్రికల్చర్ ఆఫీసర్ జి. లక్ష్మణ్ కుమార్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ కె. ప్రవీణ్ కుమార్‌తో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# 22వ రోజుకు చేరిన వీఆర్ఏల సమ్మె

## న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని సీపీఐ, దళిత బహుజన పార్టీ డిమాండ్

పిఠాపురం : (ప్రజా సీమ )

వీఆర్ఏల హక్కుల సాధన కోసం వీఆర్ఏల జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్రవ్యాప్త సమ్మెలో భాగంగా కొత్తపల్లి మండలంలో వీఆర్ఏలు బుధవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద 22వ రోజు నిరసన కొనసాగించారు. ఈ సమ్మెకు సీపీఐ, దళిత బహుజన పార్టీ నాయకులు సంయుక్తంగా సంఘీభావం తెలిపారు.కనీస వేతనం రూ.25 వేలు చెల్లించాలని, వీఆర్ఏలను పర్మినెంట్ చేయాలని, అర్హత కలిగిన వారికి వీఆర్వోలుగా పదోన్నతులు కల్పించాలని తదితర డిమాండ్లతో వీఆర్ఏలు నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా సీపీఐ నాయకులు రామకృష్ణ, నాగేశ్వరరావు మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో వీఆర్ఏలకు కనీస వేతనం రూ.25 వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. అర్హత ఉన్న వీఆర్ఏలకు వీఆర్వోలుగా పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. 22 రోజులుగా సమ్మె కొనసాగుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం పట్ల వారు ఆవేదన వ్యక్తం చేశారు.వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే సీపీఐ, దళిత బహుజన పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు, సీపీఐ, దళిత బహుజన పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# గోశాలకు 5 లక్షల విరాళాలు

## ట్రస్టు అధినేత లక్ష్మీ నరసింహ

సిద్ధవటం ప్రజా సీమ

గోశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి గోశాల ట్రస్ట్ అధినేత వెంకట నరసింహస్వామి తెలిపారు ఈ సందర్భంగా ఆయన మండలంలోని మొహిద్దిన్ సాహెబ్ పల్లె సమీపాన గోశాల ట్రస్ట్ వద్ద బుధవారం ఆయన మాట్లాడుతూ కొంతమంది దాతల సహకారాలతో గోమాతలకు త్రాగునీటి ఏర్పాటు కొరకు ఆవుల మారమ్మ గుట్ట క్రింద నుండి పైపులైను ఏర్పాటు పనులు జరుగుతున్నాయన్నారు కొంతమంది గోశాల అభివృద్ధి కొరకై దాతల సహకారాలతో ఐదు లక్షల రూ, తో పైప్ లైన్ పనులు జరుగుతున్నాయని గోశాల అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధినేత వెంకట నరసింహ స్వామి, హరికృష్ణ పాల్గొన్నారు





# పిఠాపురంలో విద్యార్థులకు మాదకద్రవ్యాలు, సైబర్ భద్రతపై పోలీసుల అవగాహన

పిఠాపురం : (ప్రజా సీమ )

పిఠాపురం పట్టణంలోని హనుమంతరాయ జూనియర్ కళాశాలలో మాదకద్రవ్యాల దుర్వినియోగం, రహదారి భద్రత, సైబర్ భద్రత, మహిళల భద్రతపై పోలీసు శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పిఠాపురం సర్కిల్ సీఐ జి.వి.వి. సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టౌన్ అదనపు ఎస్ఐ డి. లోకేష్, మహిళా పోలీస్ కానిస్టేబుల్ సంతోషి కుమారి విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు, చట్టపరమైన పరిణామాలు, రహదారి భద్రతా నియమాల ప్రాముఖ్యత, సైబర్ మోసాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మహిళల భద్రతపై అవగాహన కల్పించారు.

విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు. అలాగే అత్యవసర సహాయం కోసం 112, సైబర్ ఆర్థిక మోసాల ఫిర్యాదులకు 1930, మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం కోసం 1972 హెల్ప్‌లైన్ నంబర్లను వివరించారు. విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండడంతో పాటు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ, ఆన్‌లైన్‌లో అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.



# నా వైఫ్ మిస్సింగ్ టీజర్ రిలీజ్




ఎప్పటికప్పుడు ఎగ్జైటింగ్ కంటెంట్ తో సబ్ స్క్రైబర్స్ ను ఎంగేజ్ చేస్తోన్న ఆహా ఓటీటీ ఇప్పుడు మరో ఎగ్జైటింగ్ సిరీస్ ను మన ముందుకు తీసుకొస్తోంది. వరుణ్ సందేశ్, శ్వేతా బసు ప్రధాన పాత్రల్లో ఆహా ఒరిజినల్ నా వైఫ్ మిస్సింగ్ ఈ నెల 22వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కు రెడీ అవుతోంది. ఈ సిరీస్ తెలుగుతో పాటు తమిళంలోనూ సబ్ స్క్రైబర్స్ కు అందుబాటులో ఉండనుంది. నా వైఫ్ మిస్సింగ్ సిరీస్ ను లైట్ హౌస్ సినీ మ్యాజిక్ బ్యానర్ పై శివ కంఠంనేని నిర్మించారు. స్వాతిప్రకాష్ మంత్రిప్రగడ దర్శకత్వం వహించారు. ఈ రోజు నా వైఫ్ మిస్సింగ్ టీజర్ రిలీజ్ చేశారు. ఈ టీజర్ ఎలా ఉందో చూస్తే -- పెద్దలు కుదిర్చిన సంబంధంతో వైవాహిక జీవితంలోకి అడుగుపెడతారు వరుణ్, శ్వేతా. వారి దాంపత్య జీవితం సంతోషంగా సాగుతూ ఉంటుంది. కానీ టీజర్ లో పెళ్లిచూపుల సమయంలోనే తను వర్జిన్ కాదు అని హీరోయిన్ చెప్పడంతో హీరో షాక్ కు గురైనట్లు చూపించారు. ఆ తర్వాత పోలీస్ స్టేషన్ లో తన వైఫ్ మిస్ అయినట్లు వరుణ్ కంప్లైంట్ ఇవ్వడం క్యూరియాసిటీ క్రియేట్ చేస్తోంది. పెళ్లి చూపుల సమయంలో శ్వేత చెప్పింది నిజమేనా, ఆమె మిస్సింగ్ కు కారణాలు ఏంటి, వరుణ్ పోలీసుల సహాయంతో తన భార్య ఎక్కడుందో తెలుసుకోగలిగాడా అనే ఇంట్రెస్టింగ్ ఎలిమెంట్స్ తో టీజర్ ఆకట్టుకుంటోంది. కొత్త బంగారు లోకం సినిమాతో యూత్‌లో మంచి క్రేజ్ సంపాదించుకున్న ఈ జంట.. ఇప్పుడు మరోసారి వెండితెరపై కలిసి కనిపించేందుకు సిద్ధమవుతోంది. కొత్త బంగారు లోకంలో వీరిద్దరి కెమిస్ట్రీ అప్పట్లో ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ముఖ్యంగా యువతకు ఈ జోడీ బాగా కనెక్ట్ కావడంతో, వరుణ్ సందేశ్, శ్వేతా బసు ప్రసాద్‌లకు ప్రత్యేక గుర్తింపు వచ్చింది. చాలా కాలం తర్వాత ఈ ఇద్దరూ మరోసారి ఒకే సినిమాలో కనిపించనుండటంతో అభిమానుల్లో ఆసక్తి నెలకొంది.

# బేబీ బంప్‌తో సమంత స్టన్నింగ్ లుక్.. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఫొటోలు



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు సోషల్ మీడియాలో మరోసారి హాట్ టాపిక్‌గా మారారు. తాజాగా ఆమె పంచుకున్న గ్లామరస్ ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. ప్రత్యేకమైన ఫ్యాషన్ లుక్‌లో సమంత ఇచ్చిన స్టైలిష్ పోజులు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా బ్లాక్ కేప్-స్టైల్ టాప్, మెరిసే సీక్విన్ స్కర్ట్‌లో ఆమె కనిపించిన తీరు ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. సమంత తాజా ఫోటోషూట్‌లో బ్లాక్ సాటిన్ హై-నెక్ టాప్ ధరించారు. దానికి ఫ్లోర్ లెంగ్త్ కేప్ స్లీవ్స్ జోడించడంతో ఆమె లుక్‌కు మరింత రాయల్ టచ్ వచ్చింది. డార్క్ బ్రాంజ్, బ్లాక్ సీక్విన్ డిజైన్‌తో ఉన్న హై-వెయిస్ట్ స్కర్ట్ ఈ మొత్తం లుక్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.సింపుల్‌గా ఉన్నప్పటికీ ఎంతో స్టైలిష్‌గా కనిపించేలా ఈ లుక్‌ను రూపొందించారు. సమంతకు సంబంధించిన స్టైలింగ్, ఆభరణాలు, హెయిర్‌స్టైల్, మేకప్ మొత్తం కలిసి ఫోటోషూట్‌కు మరింత గ్లామర్‌ను తీసుకొచ్చాయి. తాజా ఫొటోల్లో సమంత తనదైన కాన్ఫిడెంట్ స్టైల్‌తో కనిపించారు. ఆమె ఫొటోలు సోషల్ మీడియాలోకి వచ్చిన వెంటనే అభిమానులు పెద్ద ఎత్తున స్పందిస్తున్నారు. సమంత కొత్త లుక్ చాలా అందంగా ఉందంటూ నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రస్తుతం సమంతకు సంబంధించిన ఈ ఫోటోషూట్ సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. ఆమె ఫ్యాషన్ సెన్స్, స్టైలిష్ లుక్‌పై అభిమానులు ప్రత్యేకంగా కామెంట్లు చేస్తున్నారు.ఇక సినిమాల విషయానికి వస్తే సమంత ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. నటిగా మాత్రమే కాకుండా నిర్మాణ రంగంలోనూ తనదైన ముద్ర వేస్తున్నారు. ఆమె నిర్మాణంలో తెరకెక్కిన 'మా ఇంటి బంగారం' చిత్రంపై కూడా ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. అదే సమయంలో 'సెలబ్రిటీ మాస్టర్ చెఫ్ తమిళం' కార్యక్రమానికి హోస్ట్‌గా వ్యవహరిస్తూ.. మరోవైపు 'రక్త బ్రహ్మాండ్' అనే వెబ్ సిరీస్‌లోనూ భాగమవుతున్నారు. దీంతో వ్యక్తిగత విషయాలతో పాటు వరుస ప్రాజెక్టులతోనూ సమంత ఎప్పటికప్పుడు వార్తల్లో నిలుస్తున్నారు. మొత్తానికి తాజా ఫోటోషూట్‌తో సమంత మరోసారి సోషల్ మీడియాలో తన గ్లామర్‌తో సందడి చేస్తున్నారు. ఆమె కొత్త లుక్‌కు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం అభిమానుల మధ్య విపరీతంగా వైరల్ అవుతున్నాయి.

# సినిమా ప్రమోషన్స్.. శివరాజ్ కుమార్‌కి త్రుటిలో తప్పిన ప్రమాదం



కన్నడ సూపర్‌స్టార్ శివరాజ్ కుమార్‌కు త్రుటిలో పెద్ద ప్రమాదం తప్పింది. కర్ణాటకలోని చిత్రదుర్గంలో ఆయన నటించిన కొత్త చిత్రం 'బెయిల్' ప్రమోషన్స్‌లో భాగంగా బసవేశ్వర థియేటర్‌కు వెళ్లిన సమయంలో ఈ ఘటన జరిగింది.థియేటర్‌లోకి ప్రవేశిస్తున్న సమయంలో అభిమానులు కాల్చిన టపాకాయ ఒకటి ఆయనకు అత్యంత సమీపంలో పేలడంతో ఒక్కసారిగా ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఈ ఊహించని పరిణామానికి భయపడిన శివరాజ్ కుమార్ వెంటనే తన ముఖాన్ని, తలను చేతులతో కవర్ చేసుకున్నారు. ఆయన భద్రతా సిబ్బంది వెంటనే అప్రమత్తమై ఆయనను రక్షించారు. కొద్దిసేపు ఆందోళనకర వాతావరణం నెలకొన్నప్పటికీ, ఎలాంటి గాయాలు కాకపోవడంతో ఆయన తేరుకుని ప్రశాంతంగా అభిమానులను పలకరించారు, థియేటర్ సిబ్బందితో మాట్లాడారు. ఈ ఘటనపై సోషల్ మీడియాలో అభిమానులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, వేదిక వద్ద సరైన ఏర్పాట్లు చేయకపోవడం పట్ల నిర్వాహకులపై మండిపడ్డారు. గతేడాది క్యాన్సర్ చికిత్స నుంచి కోలుకుని తిరిగి షూటింగ్స్‌లో పాల్గొంటున్న శివరాజ్ కుమార్, ప్రస్తుతం 'బెయిల్' చిత్రంతో పాటు తమిళంలో 'జైలర్ 2' వంటి పలు క్రేజీ ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్నారు.

# అక్టోబర్ 23న రాధిక 'డెలివరీ బాయ్' రిలీజ్

రాధిక శరత్ కుమార్, లియో శివకుమార్, బ్రిగిడా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తమిళ చిత్రం 'డెలివరీ బాయ్' విడుదల తేదీ ఖరారైంది. నాని దర్శకత్వం వహిస్తున్న ఈ ఎమోషనల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను ఈ ఏడాది అక్టోబర్ 23న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి తీసుకురానున్నట్లు చిత్ర బృందం బుధవారం అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు ప్రముఖ మ్యూజిక్ లేబుల్ 'సరిగమ తమిళ్' తమ సోషల్ మీడియా ఖాతాల ద్వారా విడుదల తేదీ పోస్టర్‌ను పంచుకుంది. ఈ సినిమా కథాంశం గురించి దర్శకుడు నాని గతంలో ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. "తల్లిని కాపాడుకోవడం కోసం ఓ డెలివరీ బాయ్ చేసే ప్రయత్నమే ఈ సినిమా కథ. దిగువ మధ్యతరగతి కుటుంబానికి చెందిన హీరో, తన తల్లిని రక్షించుకోవడానికి ఎలాంటి పోరాటం చేశాడనేది ఉత్కంఠభరితంగా ఉంటుంది. సినిమా ప్రారంభం నుంచి చివరి వరకు ప్రేక్షకులను కథలో లీనమయ్యేలా చేస్తుంది" అని ఆయన వివరించారు. గతేడాది డిసెంబర్‌లోనే ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకుంది. చెన్నై, కోయంబత్తూర్‌లలో కేవలం 42 రోజుల వ్యవధిలోనే మొత్తం చిత్రీకరణను ముగించడం విశేషం. షూటింగ్ పూర్తయిన వెంటనే డబ్బింగ్ సహా పోస్ట్-ప్రొడక్షన్ పనులను వేగంగా పూర్తి చేశారు. ఈ చిత్రంలో దుష్యంత్, కాళీ వెంకట్, బోస్ వెంకట్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. అశాసి క్రియేషన్స్ పతాకంపై అముత లియోనీ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సుందరమూర్తి సంగీతం అందిస్తుండగా, ప్రసన్న కుమార్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

# సక్సెస్ మాత్రం అందుకోలేకపోతున్నారు



పాయల్ రాజ్‌పుత్‌కు ఆఫర్లు తగ్గాయా? ఒకే ఒక్క సినిమాతో స్టార్‌గా మారి.. ఇప్పుడు మళ్లీ గట్టిగా ప్రయత్నిస్తున్న ఈ హీరోయిన్ తెలుగు సినీ ప్రేక్షకులకు పెద్దగా పరిచయం అవసరం లేని పేరు పాయల్ రాజ్‌పుత్. అందం, గ్లామర్‌తో పాటు నటనతోనూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఈ భామ.. కెరీర్ ప్రారంభంలోనే భారీ సక్సెస్‌ను అందుకుంది. అయితే ఆ తర్వాత అదే స్థాయిలో వరుస విజయాలను అందుకోలేకపోయింది. దీంతో ఒకప్పుడు వరుస అవకాశాలతో బిజీగా కనిపించిన పాయల్.. ఇప్పుడు ఆచితూచి సినిమాలు ఎంపిక చేసుకుంటోంది. పాయల్ రాజ్‌పుత్ కెరీర్‌ను 'ఆర్ 100'కు ముందు.. ఆ తర్వాత అని చెప్పుకోవచ్చు. 2018లో అజయ్ భూపతి దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా సంచలన విజయాన్ని అందుకోవడంతో పాయల్ ఒక్కసారిగా టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఇందులో ఆమె పోషించిన ఇందు పాత్ర ప్రేక్షకులపై బలమైన ముద్ర వేసింది. ముఖ్యంగా నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో పాయల్ చూపించిన నటనకు మంచి ప్రశంసలు దక్కాయి. పాయల్ కూడా పలుమార్లు 'ఆర్ 100' తన జీవితాన్ని మార్చేసిన సినిమా అని చెప్పుకొచ్చింది. 'ఆర్100' తర్వాత పాయల్‌పై అంచనాలు భారీగా పెరిగాయి. అయితే ఆ తర్వాత వచ్చిన సినిమాలు మాత్రం ఆమెకు ఆశించిన స్థాయిలో విజయాలను అందించలేకపోయాయి. 'సీత', 'ఆర్ డీ ఎక్స్ లవ్', 'వెంకీ మామ', 'డిస్కో రాజా', 'అనగనగా ఓ అతిథి', 'తీస్ మార్ ఖాన్', 'జిన్నా', 'మయా పేటిక', 'రక్షణ' వంటి చిత్రాల్లో నటించినప్పటికీ.. 'ఆర్ ఎక్స్ 100' స్థాయి ఇంపాక్ట్ మాత్రం మరోసారి రాలేదు. ఆర్ 100 తర్వాత పాయల్‌కు మరోసారి బలమైన గుర్తింపు తీసుకొచ్చిన సినిమా 'మంగళవారం'. అజయ్ భూపతి దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రంలో శైలుగా ఆమె చాలా విభిన్నమైన పాత్రను పోషించింది. ఈ పాత్ర కోసం మానసికంగా, భావోద్వేగంగా చాలా కష్టపడాల్సి వచ్చిందని పాయల్ స్వయంగా చెప్పింది. 'మంగళవారం' తన కెరీర్‌లో మరో ముఖ్యమైన చిత్రంగా నిలిచింది. ఈ సినిమా ద్వారా తాను కేవలం గ్లామర్ పాత్రలకు మాత్రమే పరిమితం కాదని పాయల్ నిరూపించుకునే ప్రయత్నం చేసింది. కానీ స్టార్ హీరోయిన్ స్థాయిలో వరుసగా భారీ కమర్షియల్ సినిమాలు, పెద్ద హీరోల సరసన అవకాశాలు రావడం మాత్రం తగ్గింది. దీనిపై గతంలో పాయల్ కూడా ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసింది. 'ఆర్100'లో నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్ర చేయడం వల్ల ప్రేక్షకులు, దర్శకులు తనను అదే తరహా పాత్రల్లో ఊహించి ఉండొచ్చని ఆమె అభిప్రాయపడింది. తాను అన్ని రకాల పాత్రలు చేయాలనుకుంటున్నానని, ఇంకా తనకు చాలా దూరం వెళ్లాల్సి ఉందని చెప్పింది. రీసెంట్ గా లీడర్ అనే సినిమా చేసింది. కానీ ఈ సినిమా కూడా ఫ్లాప్ అయ్యింది.

# 50 కోట్ల క్లబ్బులో 'మందాడి'

తమిళంలో హాస్య నటుడిగా కెరీర్ ప్రారంభించి, తర్వాత కథానాయకుడిగా మారిన నటుడు సూరి. తెలుగులో యూట్యూబ్ ఫిలిమ్స్ నుంచి కెరీర్ స్టార్ట్ చేసి, తర్వాత సినిమాల్లో హీరోగా స్నేహితుడి పాత్రలు చేసి, ఆ తర్వాత హీరోగా మారిన నటుడు సుహాస్. వీళ్ళిద్దరూ కలిసి నటించిన సినిమా 'మందాడి'. మందాడి'లో సూరి హీరోగా, సుహాస్ విలన్‌గా నటించారు. ఈ చిత్రాన్ని ఎల్రెడ్ కుమార్ సమర్పణలో ఆర్ఎస్ ఇన్ఫోటైన్‌మెంట్ పతాకంపై ఎల్రెడ్ కుమార్ నిర్మించారు. మతిమారన్ పుగళేంది దర్శకుడు. సూరి సరసన మహిమా నంబియార్ కథానాయికగా నటించగా... సత్యరాజ్, రవీంద్ర విజయ్, మిథున్, బాల శరవణన్ ఇతర కీలక పాత్రలు పోషించారు. కలెక్షన్స్ పరంగా ఈ సినిమా సరికొత్త రికార్డులు క్రియేట్ చేసింది. బాక్స్ ఆఫీస్ బరిలో 'మందాడి' సినిమా 150 కోట్ల రూపాయలు కలెక్ట్ చేసింది. ఏపీ, తెలంగాణలో ఈ చిత్రాన్ని మైత్రి మూవీ డిస్ట్రిబ్యూటర్స్ సెప్టెంబర్ 10న విడుదల చేసింది. తెలుగులో మంచి స్పందన అందుకుంది. తమిళనాడు బాక్స్ ఆఫీస్ లెక్కలు చూస్తే... కొత్త రికార్డులను క్రియేట్ చేసింది. తమిళ, తెలుగు రాష్ట్రాలతో పాటు విడుదల చేసిన అన్ని ఏరియాలలో 'మండాడి'కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇప్పటి వరకు తమిళనాడులో వంద కోట్లకు పైగా గ్రాస్ కలెక్ట్ చేసింది. ప్రపంచ వ్యాప్తంగా రూ. 150 కోట్లకు పైగా గ్రాస్ కలెక్ట్ చేసింది. అటు సూరి, ఇటు సుహాస్... ఇద్దరి కెరీర్‌లలో 'మందాడి' బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. 'మండాడి'లోని బోట్ సీక్వెన్స్, రేసింగ్ సన్నివేశాలకు థియేటర్లలో విజిల్స్ పడ్డాయి. ఈ చిత్రానికి కథిర్ విజువల్స్, జీవీ ప్రకాష్ సంగీతం, పీటర్ హెయిన్ - దిలీప్ సుబ్బరాయన్ - మహేష్ మాథ్యూ యాక్షన్ సీక్వెన్స్ హైలెట్‌గా నిలిచాయి. సూపర్ స్టార్ రజనీకాంత్, కమల్ హాసన్ సహా పలువురు తమిళ సెలబ్రిటీలు ఈ సినిమాపై ప్రశంసల జల్లు కురిపించారు. ఈ చిత్రానికి మణికందన్ సహ నిర్మాత.




# ఫౌజీ' కంటే ముందు స్పిరిట్..

ఇండియాస్ బిగ్గెస్ట్ సూపర్ స్టార్, రెబల్ స్టార్ ప్రభాస్ చేతిలో నాలుగు సినిమాలు ఉన్నాయి. వాటిలో 'ఫౌజీ', 'స్పిరిట్' సినిమాల చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. అయితే... ఆ సినిమాల విడుదల విషయంలో కాస్త కన్‌ఫ్యూజన్ నెలకొంది. దానికి ప్రభాస్ తెర దించినట్టు తెలిసింది. థియేటర్లలోకి 'ఫౌజీ' కంటే ముందు 'స్పిరిట్'ను తీసుకు రావాలని ప్లాన్ చేశారట. హను రాఘవపూడి దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా నటిస్తున్న సినిమా 'ఫౌజీ'. తొలుత ఈ ఏడాది (2026) డిసెంబర్ మొదటి వారంలో విడుదల చేయాలని ప్లాన్ చేశారు. కానీ, ఆ తేదీకి సినిమా రావడం కష్టమని చిత్ర నిర్మాతలలో ఒకరైన 'మైత్రీ మూవీ మేకర్స్' రవిశంకర్ యలమంచిలి తెలిపారు. దాంతో ప్రభాస్ హీరోగా సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'స్పిరిట్' విడుదల సైతం వాయిదా పడే అవకాశాలు ఉన్నాయని ఫిల్మ్ నగర్ సర్కిళ్ళలో వినిపించింది. ఎందుకంటే... ఆ సినిమాను వచ్చే ఏడాది (2027) మార్చి 5న విడుదల చేయడానికి ప్లాన్ చేశారు. డిసెంబర్ నెలలో రావాల్సిన 'ఫౌజీ' రెండు మూడు నెలలు వెనక్కి వెళితే... మార్చి 2027లో విడుదలకు సిద్ధమవుతున్న 'స్పిరిట్' కూడా వెనక్కి వెళుతుందని ట్రేడ్ వర్గాలు భావించాయి. అయితే... 'ఫౌజీ' లేటైనా సరే 'స్పిరిట్' లేట్ కాకూడదని, హను రాఘవపూడి సినిమా కంటే ముందు సందీప్ రెడ్డి వంగా సినిమాను రిలీజ్ చేయాలని ప్రభాస్ డిసైడ్ అయ్యారట. అదీ సంగతి. తన కెరీర్‌లో 24వ సినిమా అనుకున్న 'ఫౌజీ'ని వెనక్కి తీసుకు వెళ్లి... 25వ సినిమా అనుకున్న 'స్పిరిట్'ను ప్రభాస్ ముందుకు తీసుకు వస్తున్నారన్నమాట. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తున్న 'స్పిరిట్'ను ముందుగా అనుకున్న ప్లాన్ ప్రకారమే షూట్ చేస్తున్నారు. కానీ, హను రాఘవపూడి దర్శకత్వంలోని 'ఫౌజీ' చిత్రీకరణ ఇంకా పూర్తి కాలేదు. అది సాగుతూ వెళుతోంది. అందువల్ల, వచ్చే ఏడాది వేసవి తర్వాత థియేటర్లలోకి తీసుకు రావడానికి సన్నాహాలు చేస్తున్నారట.




Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma